## కాశ్మీర్ ఉన్మాద చర్య.. పుల్వమా కంటే పెద్ద దాడి

### ఉగ్ర బాధితులకు సంఘీబావం
### కణేకల్లులో ప్రజా ఘన కొవ్వత్తుల నివాళి ర్యాలీ

కణేకల్లు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:



పట్టణంలో భారీ ర్యాలీ నిర్వహిస్తున్న ముస్లిం సోదరులు.

కాశ్మీర్ పహాల్గామ్‌లో భయంకరంగా ఉగ్రదాడికి 28మంది పర్యాటక టూరిస్ట్‌లు మృతి ఘటన దేశానికి చీకటి రోజు ఇది పుల్వామా ఘటన కంటే పెద్ద దాడి హేయం అని కణేకల్లు ప్రజలు తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఉగ్రదాడి పర్యాటకులపై అమానుష కాల్పులలో బాధితులకు సంఘీభావంగా, మృతులకు ఘన నివాళి అర్పిస్తూ ఉగ్రవాదం నశించాలి అనే గట్టి నినాదంతో బుధవారం స్థానిక పట్టణంలో ప్రజలు పెద్ద ఎత్తున తరలి వచ్చి దిగువ వీధి నుండి ఆర్టీసి బస్టాండ్ కూడలి దాక కొవ్వత్తుల చేతబట్టి ఉగ్రఉన్మాద చర్యకు బ్యానర్‌తో నిరసన చేపట్టారు. భూతల స్వర్గంగా తన పూర్వ వైభవాన్ని తిరిగి పొందేందుకు ప్రయత్నిస్తున్న కాశ్మీర్ ఘటన చీకటి నీడలను పడేసేలా సాగిన ఉగ్ర చర్య ఉన్మాదులను కఠినంగా శిక్షించే చర్యలు కేంద్ర ప్రభుత్వం తక్షణమే తీసుకోవవాలని డిమాండ్ చేశారు. భిన్నత్వంలో ఏకత్వం గల బారత దేశానికి ఔన్నత్యానికి ప్రమాద ముప్పు వాటిల్లితే యావత్తు భారతీయులంగా ఎదుర్కొనేందుకు సిద్దంగా ఉన్నామని ఉగ్రవాదాన్ని కూకటి వేళ్ళతో పీకి పడేయాలని ప్రభుత్వానికి ముస్లిం ప్రజలు ఐక్యంగా ముక్తకంఠంతో విజ్ఞప్తి చేశారు.

## వివాహ వేడుకల్లో మాజీ ఎమ్మెల్యే కాపు

డి.హీరేహాళ్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:



వధూవరులను ఆశీర్వదిస్తున్న మాజీ ఎమ్మెల్యే కాపు

డి. హీరేహాళ్ మండలపరిధిలోని ఓబుళాపురం గ్రామానికి చెందిన బసవరాజు కుమారుడు మల్లికార్జున మరియు సుష్మ వివాహ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే కాపు రామచంద్రారెడ్డి పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మాజీ మండల కన్వీనర్ వన్నూరుస్వామి, గ్రామసర్పంచ్ బోయ మల్లికార్జున, విజయ్‌గౌడ, తిప్పేస్వామి, ధర్మేంద్ర గౌడ, గోవిందు, కుమారి తదితరులు పాల్గొన్నారు.

## వ్యక్తి మిసింగ్ కేసు నమోదు.

డి.హీరేహాళ్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:



జనార్థన్‌రెడ్డి ఫైల్‌ఫోటో

డి.హీరేహాళ్ మండలంలోని గొడిశెలపల్లి గ్రామానికి చెందిన జనార్థన్‌రెడ్డి(40)అనే వ్యక్తి ఈ నెల 15వ తేదీ నుండి కనబడలేదని బార్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపడుతున్నట్లు ఎస్సై గురుప్రసాద్‌రెడ్డి తెలిపారు. ఎస్సై తెలిపిన మరిన్ని వివరాల మేరకు జనార్థన్‌రెడ్డి ఈ నెల 15వ తేదీన బళ్లారికి వెళ్లి పొలంకు మందు తీసుకొని వస్తానని చెప్పి వెళ్లినాడని, ఇప్పటి వరకు తిరిగి రాలేదని బార్య పేర్కొన్నారన్నారు. వీరికి ఒక కొడుకు, ఒక కూతురు ఉన్నారన్నారు. ఎవరికైనా సమాచారం తెలిస్తే డి.హీరేహాళ్ ఎస్సై 9490109174, రాయదుర్గం రూరల్ సీఐ 9440796825కి సమాచారం అందించాలని తెలిపారు.

## దళితులు సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సిపిఎం పాదయాత్ర

కొత్తచెరువు ఏప్రిల్ 23 ప్రభాతవార్త.



పాదయాత్ర నిర్వహిస్తున్న సిపిఎం నాయకులు.

కొత్తచెరువు మండలం ఇరగంపల్లి , మామిళ్ళకుంట క్రాస్ నుంచి సిపిఎం నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పేద ప్రజలు పలు సమస్యలు పరిష్కరించడంలో నిర్లక్ష్య వైఖరి నీ నిరసిస్తూ కొత్తచెరువు తాసిల్దార్ కార్యాలయం వరకు పాదయాత్ర నిర్వహించారు ఈ పాదయాత్రకు అనూహ్య లభించిందన్నారు అనంతరం డిప్యూటీ తాసిల్దార్ బాల వీరాంజనేయులు కి వినతి పత్రం సమర్పించారు ఈ సందర్భంగా సిపిఎం నాయకులు మాట్లాడుతూ మండలంలో ఇరగంపల్లి మామిళ్ల కుంట క్రాస్ గ్రామాల్లో దళితులు పేద ప్రజలకు స్మశాన వాటికలు కి స్థలాలు లేకపోవడం వల్ల వంకల్లోనూ ఎరువులలోను రైల్వే ట్రాక్ పక్కన తరిత తదితర ప్రాంతాల్లో మృతి చెందిన వ్యక్తులకు దహన సంస్కారాలు నిర్వహించనున్నారు స్మశానాలు స్థలాలు కేటాయించి సరిహద్దులు ఏర్పాటుచేసి ప్రహరీ కంచ నిర్మించాలన్నారు అలాగే, నిరుపేదలకు, భూ కేటాయింపులు చేయకపోవడం వల్ల ప్రజలు తీర్వ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని నాయకులు పేర్కొన్నారు ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పేద ప్రజల సమస్యలు పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఈ కార్యక్రమంలో అంకే ముత్యాలు , బ్యాల్లు అంజి మహిళలు ప్రజలు , తదితరులు పాల్గొన్నారు

## పది ఫలితాల్లో బాలికలదే హవా

కణేకల్లు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:



ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులు

రాష్ట్ర ప్రభుత్వం బుధవారం ప్రకటించిన పదవ తరగతి ఫలితాలలో ఉత్తమ ఫలితాలు సాధించినది బాలికలే. కణేకల్లు మండల కేంద్రంలోని శ్రీ విద్యానికేతన్ నేషనల్ స్కూల్ నందు కావ్య శ్రీ 590మార్కులు సాధిచింది. అలాగే లిటిల్ ఏంజెల్ ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు బంగి నందిని 578మార్కులు సాధించింది. ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివిన అమ్మాయిలు ముందంజలో ఉన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు ఉత్తమ ఫలితాలు సాధించడం పై ప్రభుత్వ పాఠశాలలపై కూడా ప్రజలకు నమ్మకం ఏర్పడింది. కణేకల్లు మండల పరిధిలోని హనకనహాల్ గ్రామం ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల నందు గణేష్‌రెడ్డి 584మార్కులు సాధించాడు. కణేకల్లు ప్రభుత్వ ఉన్నత బాలికల పాఠశాల నందు కురాకుల పిరదోస్ 567మార్కులు సాధించాడు. అలాగే కణేకల్లు మండలంలోని బ్రహ్మసముద్రం గ్రామం ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన చాకలి సింధు 553మార్కులు సాధించాడు. ఈ ఫలితాలపై ఆ పాఠశాల ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు వారి తల్లిదండ్రులు ఆనందం వ్యక్తపరిచారు.

## ప్రకృతి వ్యవసాయంపై అవగాహన కార్యక్రమం

గుడిబండ ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని చిగతుర్పి, జమ్మలబండ గ్రామాలలో ప్రకృతి వ్యవసాయంపై అధికారులు అవగాహన కార్యక్రమం నిర్వహించారు ఈ వారు మాట్లాడుతూ రైతులు తమ పంట పొలాల్లో రసాయన ఎరువుల వాడకం తగ్గించి సేంద్రియ ఎరువులు వాడకం పెంచాలని తద్వారా భూమి సారవంతంగా ఉంటుందని అలాగే ప్రకృతి వ్యవసాయం చేయడం వల్ల కలిగే ప్రయోజనాలను రైతులుకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో జడ్పీఎన్ఎఫ్ సూపర్వైజర్ హనుమంతరాప్ప, మాజీ ఎంపిటిసి భోజరాజు, లలిత, అంబిక, రఘునాథ్, చంద్రప్ప, రామలింగప్ప, పాల్గొన్నారు.

## ఎంజెపి విద్యార్థులుదే మండలంలో టాప్

### 58 శాతానికే పరిమితమైన కెజిబివి
### 8 మంది ఉత్తీర్ణత తో మిగిలినపోయిన కలుగోడు హై స్కూల్
### మండల టాపర్ గా ఎంజెపి విద్యార్థిని అనూష

గుమ్మఘట్ట ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండలంలోని పదవ తరగతి పరీక్ష ఫలితాలలో భాగంగా మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే స్కూల్ నందు విద్యార్థిని ఎ అనూష 600/580 టాపర్ గా నిలిచింది మండలంలోని 548 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 290 మంది విద్యార్థులు విద్యార్థినులు పాసయ్యారు దీనిలో కలుగోడు స్కూల్ 21 గాను 8 మంది పూలకుంట 31 గాను 16 మంది రంగచేడు 28 గాను 16 నేత్రపల్లి 71 గాను 35 భూపసముద్రం 21 గాను 12 గొల్లపల్లి 92 గాను 26 గుమ్మఘట్ట 35 గాను 13 కస్తూరిబా గాంధి గుమ్మఘట్ట లో 36 గాను 21 గోనభావి 43 గాను 21 తాళ్ళకేర 52 గాను 13 మహాత్మా గాంధీ జ్యోతి భాపులే లో 118 గాను 109 మంది ఉత్తీర్ణత సాధించారని ఎంఈఓ 2 రామచంద్ర తెలిపారు

## పార్టీలకతీతంగా వందలాది మంది హిందూ బంధువులు కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ

రొద్దం ఏప్రిల్ 23 తర్వాత వార్త



పురవీధులలో కొవ్వొత్తులతో నిరసన ర్యాలీ చేస్తున్న హిందూ బంధువులు.

స్థానిక పెద్ద ఆంజనేయ స్వామి దేవాలయం నుండి రొద్దం పురవీధుల గుండా మండల బిజెపి అధ్యక్షుడు ఈ పవన్ కుమార్ ఆధ్వర్యంలో చిన్నయ్య టీ కొట్టు సర్కిల్ వైఎస్ఆర్ సర్కిల్ అంబేద్కర్ సర్కిల్ నుండి స్థానిక బస్టాండ్ సెంటర్‌కు చేరుకొని కొవ్వొత్తుల చేత పట్టుకొని నిరసన ర్యాలీ చేపట్టారు ఈ కార్యక్రమంలో పార్టీ స్థాపన దివాస్ జిల్లా కో కన్వీనర్ నీరుగంటి వేణుగోపాల్ మాట్లాడుతూ ఉగ్రవాదుల చర్యలను తీవ్రంగా ఖండిస్తున్నామని దశాబ్దాలుగా టెర్రరిజాన్ని ప్రోత్సహిస్తున్న పాకిస్తాన్ కు బుద్ధి చెప్పాలని ప్రభుత్వాన్ని కోరుతున్నామని హిందువుల ఐక్యత వర్ధిల్లాలి భారత్ మాతాకు జై అంటూ నినాదాలు చేశారు అనంతరం ఉగ్రవాదుల దాడిలో అమాయక ప్రజలు ప్రాణాలు కోల్పోయారని వారి ఆత్మకు శాంతి చేకూరాలని ప్రగాఢ సంతపం తెలియజేస్తున్నామన్నారు.

## పదవతరగతి ఫలితాల్లో వంద శాతం ఉత్తీర్ణత సాధించిన రవీంద్ర విద్యానికేతన్ పాఠశాల

గుడిబండ ఏప్రిల్ 23 ప్రభాతవార్త



విద్యార్థి హరీష్

ఇటీవల విడుదలైన పదవతరగతి ఫలితాల్లో మండల కేంద్రంలోని రవీంద్ర విద్యానికేతన్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల వందశాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటింది. ఈ క్రమంలో నిరుపేద కుటుంబానికి చెందిన తాళ్ళకెర గ్రామానికి చెందిన శివన్న, పుష్పలత కుమారుడు హరీష్ 587 మార్కులు సాధించి మండలంలో అత్యధిక మార్కులు సాధించిన ఘనతను సొంతం చేసుకొన్నాడు. ఈ సందర్భంగా నిరుపేద కుటుంబానికి చెందిన హరీష్ కు పాఠశాల కరస్పాండెంట్ రాజు అన్నివిధాలా సహాయసహకారాలు అందించి మండల టాపర్ గా నిలవడానికి కారణమవ్వడం హర్షించదగ్గ విషయం.

## శ్రీ టీచ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ లో విజయ పరంపర

రొద్దం. ఏప్రిల్ 23 ప్రభాత వార్త



పి.తేజస్విని ,బి.వందన , ఈ.లోహిత్ గౌడ్

శ్రీ టీచ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ స్థాపించి 25 సంవత్సరాలుగా విజయ పరంపర కొనసాగుతూనే ఉందని మండలంలోనే మొదటి ఐదు స్థానాలు టీచ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థులు మంచి ప్రతిభను కనబరిచారు. శీళీది పరీక్ష ఫలితాలలో 20242025 ఫలితాలలో శ్రీ టీచ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ విద్యార్థులు పి తేజస్విని 587 బి వందన 580 ఈ రోహిత్ గౌడ్ 572 మార్కులతో మండల ప్రథమ ద్వితీయ తృతీయస్థానాలు సాధించడం జరిగిందని అదేవిధంగా 650పైగా మార్కులు సాధించిన విద్యార్థులు కేఎల్ నవ్య 568 వి రష్మీ 562 కే సిద్ధార్థ 557 ఎల్ హర్షిత మార్కులు సాధించడం జరిగిందని 33 మంది విద్యార్థులకు గాను 32 మందితో 96 పర్సంటేజ్ సాధించి మండలంలోని మొదటి స్థానం సాధించడం జరిగిందని అంతేకాకుండా 11 మంది విద్యార్థులకు 500 పైగా మార్కులు సాధించడం గర్వంగా ఉందని ఇంతటి ఘనవిజయం సాధించిన విద్యార్థులకు శ్రీ టీచ్ ఇంగ్లీష్ మీడియం హై స్కూల్ అధ్యాపక బృందానికి కరస్పాండెంట్ తిమ్మారెడ్డి శుభాకాంక్షలు తెలియజేశాడు

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం.

కణేకల్లు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త:



పూర్వ విద్యార్థులు అందరూ ఒకే చోట కలిసిన దృశ్యం.

కణేకల్లు మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1996-97లో పూర్వ విద్యార్థుల సమ్మేళనం బుధవారం ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్తులు ఒకరికి ఒకరు ఆలింగనం చేసుకొని ఆ రోజులు జ్ఞాపకంని నెమరు వేసుకుంటూ కూసి కూసిగా గడిపారు. పూర్వ విద్యార్థులు వారి కుటుంబ సభ్యులతో సహాపాల్గొని రోజంతా ఎంతోసంతోషంగా గడిపారు. సందర్భంగా గురువులను విద్యార్థులు సన్మానించారు. ముందుగా సరస్వతి దేవి విగ్రహ ప్రతిష్ట నిర్వహించారు. చాలా మంది ఈ పాఠశాలో చదివిన విద్యార్థులు సమ్మేళాలు చేసుకుని సరదాగా గడిపి వెళ్లిపోయారు. కానీ చదివిన పాఠశాలను గుర్తుపెట్టుకుని ఏదో ఒక గుర్తింపు చేయాలనే ఉద్దేశంతో గతంలో పూర్వ విద్యార్థులు కూడా ఆ పాఠశాలకు గేటు నిర్మాణం చేయించారు. అలాగే 1996-97లో చదివిన పూర్వ విద్యార్థులు ఆ పాఠశాల ఆవరణలో సరస్వతి దేవి విగ్రహాన్ని ప్రతిష్టించి చదువుల తల్లి సరస్వతి ప్రతి రోజు విద్యార్థులు పూజించేలా మంచి కార్యాన్ని చేపట్టారని స్థానికులు తెలిపారు.

## 104 సేవలపై అవగాహన కార్యక్రమం

సత్యసాయి జిల్లా వైద్యము ఏప్రిల్ 23 ప్రభాతవార్త



104 సవాలు పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం

పుట్టపర్తి మండల పరిధిలోని పైపల్లి గ్రామంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో 104 సేవలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి డాక్టర్ జ్యోత్స్న మాట్లాడుతూ, 104 సేవల ద్వారా గ్రామస్థులకు అందించే వైద్య సేవలపై వివరించారు. గర్భిణీలు, బాలింతలు, వృద్ధులు, పడక నుండి లేవలేని వారికి ఇంటికే వచ్చి అందించే వైద్య సేవలతోపాటు, గ్రామాల్లో ప్రతి ఒక్కరికీ ఆరోగ్య పరీక్షలు, ఉచిత మందుల పంపిణీ వంటి సేవలు అందుతున్నాయని తెలిపారు. అలాగే ప్రతి ఒక్కరూ పౌష్టికాహారం తీసుకోవాలని, రోజువారీ వ్యాయామం, యోగా అలవర్చుకోవాలని సూచించారు. ఈ వేసవిలో వడదెబ్బతో పాటు సీజనల్ వ్యాధులనుంచి జాగ్రత్తలు పాటించాలని, ఏవైనా అనారోగ్య లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆసుపత్రిని సంప్రదించాలని ఆమె సూచించారు. ఈ కార్యక్రమంలో సామాజిక ఆరోగ్య అధికారి నగేష్, ఎం ఎల్ హెచ్ పి లక్ష్మి నారాయణమ్మ, ఆరోగ్య కార్యకర్త నాగ జ్యోతి, ఆశా కార్యకర్త చెన్నకృష్ణమ్మ, 104 సిబ్బంది మోహన్ పాల్గొన్నారు.

## పదవీ విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి తప్పని మజిలి

పుట్టపర్తి (కల్చరల్), ఏప్రిల్ 23, ప్రభాతవార్త



కృష్ణమూర్తిని సన్మానిస్తున్న వైఎస్ఆర్‌టిఎ నాయకులు

పదవీ విరమణ అనేది ప్రతి ఒక్క ఉద్యోగికి తప్పని ఒక మజిలి వంటిందని వై.ఎస్.ఆర్.టి.ఎ జిల్లా అధ్యక్షులు పి.వి.రమణ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం పుట్టపర్తి మండల పరిధిలోని చెర్లోపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో పదవీవిరమణ పొందిన కృష్ణమూర్తి సన్మాన కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ, కృష్ణమూర్తి విద్యార్థులకు అందించిన సేవలు అపారమన్నారు. ఆయన పదవీ విరమణ అనంతరం శేషజీవితం సుఖసంతోషాలతో కళకళాడుతూ నిండునూరేళ్ళు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌టిఎ నాయకులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మండల వ్యాప్తంగా 10వ తరగతి విద్యార్థుల 60 శాతం ఉత్తీర్ణత

### - మండల విద్యాధికారి మల్లారెడ్డి - మండల టాపర్ వై.ఈశ్వరి

బెలుగుప్ప, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



వై.ఈశ్వరి , టి.మధుశ్రీ , పోజియా , బి.హర్షవర్ధన్‌రెడ్డి

మండల కేంద్రంలో బుధవారం రోజు 10వ తరగతి విద్యార్థినీ విద్యార్థులు రాష్ట్ర వ్యాప్తంగా విడుదల చేశారని మండల విద్యాధికారి మల్లారెడ్డి తెలిపారు. జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలకు చెందిన విద్యార్థులు మండల టాపర్‌గా వై.ఈశ్వరి (బెలుగుప్ప) 600లకుగాను 574 మార్కులు సాధించింది. పి.మధుశ్రీ 568, పోజియా 563, గంగవరం శ్రీనివాస విద్యానికేతన్ స్కూల్‌లో వి.హర్షవర్ధన్‌రెడ్డి 563 మార్కులు సాధించారని, మండలంలో 399మంది విదవ్యార్థులకుగాను 241 మంది ఉత్తీర్ణులయ్యారన్నారు. 60శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.

## భూ సమస్యలను పరిష్కరించాలి - జేపసి చెన్నమల్లప్ప

బెలుగుప్ప, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

బెలుగుప్ప మండల కేంద్రంలో తహశీల్దారు కార్యాలయంలో బుధవారం తాలూకా ఎస్సీ, ఎస్టీ అధ్యక్షులు చెన్నమల్లప్ప వినతిపత్రం తహశీల్దారుకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మండలంలో భూ సమస్యల గురంచి రైతులు ఎన్నో ఇబ్బందులు పడుతున్నారని ఆ భూ సమస్యలను వెంటనే పరిస్కరించాలనిపరిష్కరించకపోతే పోరాటాలు చేసి ఉన్నతాధికారులకు తెలియజేస్తామని తెలిపారు. ఎస్సీ, ఎస్టీ ప్రజలకు రెండు ఎకరాలు సీలింగ్ లాండ్‌ను ఇవ్వాలని వారిని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జేసి కార్యదర్శి దొనతిమ్మ, ఎమ్మార్పిఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## జమ్ము కాశ్మీర్‌లో జరిగిన ఉగ్రవాద దాడి హేయమైన చర్య...!

ధర్మవరం ఏప్రిల్ 23(ప్రభాతవార్త)

జమ్ము కాశ్మీర్‌లో ఇటీవల జరిగిన దుర్మార్గమైన ఉగ్రదాడి హేయమైన చర్య అని దీనిని యావత్ భారత సమాజం తీవ్రంగా ఖండిస్తోందని మంత్రి సత్య కుమార్ వ్యక్తిగత కార్యదర్శి హరీష్ బాబు పేర్కొన్నారు. ఈ ఉగ్రదాడికి నిరసనగా ధర్మవరంలో బుధవారం బీజేపీ ఆధ్వర్యంలో కాగడాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా హరీష్ బాబు మాట్లాడుతూ దేశభద్రత కోసం, శాంతి స్థాపన కోసం ఎంతగానో పోరాడుతున్న మన పోలీసులపై ఉగ్రవాదులు దాడి చేసి, దాదాపు 20 మంది అమాయక టూరిస్టులను అత్యంత కిరాతకంగా హత్య చేసిన దుర్ఘటన దేశ ప్రజల హృదయాలను కలిచివేసిందన్నారు. ఆర్టికల్ 370 రద్దయిన తర్వాత జమ్ము కాశ్మీర్‌లో శాంతి పుష్పాలు విరుస్తున్న సమయంలో, ఈశాన్య సరిహద్దుల్లో నుంచి పాకిస్తాన్ ప్రేరేపిత ఉగ్రవాద సంస్థలైన లష్కరే తోయిబా, ఐఎస్ఐ, ఐసిస్ చట్టాల ఆధ్వర్యంలో ఇటువంటి దాడులు చేయబడ్డాయన్న విషయం స్పష్టమవుతోందని చెప్పారు. ఇది కేవలం ఒక సాధారణ దాడి మాత్రమే కాదని ఇది భారత దేశ భద్రత, ప్రజల మానవతా విలువలపై జరిగిన ఒక పిరికిపంద యుద్ధం అని అభివర్ణించారు. పాకిస్తాన్‌లో ఆర్థిక సంక్షోభం, అంతర్గత కలహాలు తీవ్రతరం అయిన నేపథ్యంలో, అక్కడి ప్రభుత్వం తమ ప్రజల దృష్టిని మళ్లించేందుకు భారత్‌లో శాంతిని అస్తవ్యస్తం చేయాలని కుట్రలు పన్నుతోందన్నారు. ఇవన్నీ ఇస్లామిక్ తీవ్రవాద భావజాలానికి చెందిన కుట్రలేనని, ఇవి కులమతాలుగా కాకుండా మానవత్వంపై జరిగిన దాడిగా చూస్తూ దేశ ప్రజలంతా ఇలాంటి ఘటనలను వ్యతిరేకించాలన్నారు . ఈ దేశంలో తప్పుడు లౌకికవాద ధోరణులతో ఓటు బ్యాంకు రాజకీయాలు చేయాలనుకునే రాజకీయ పార్టీలకు హెచ్చరిక ఇస్తున్నామని దేశభద్రత, సమాజ శ్రేయస్సు కోసం మీరు రాజకీయ ప్రయోజనాలను పక్కన పెట్టి, దేశ పరిరక్షణకు పునాదులుగా నిలబడాలన్నారు. మన దేశ భద్రతా వ్యవస్థ ఇప్పటికే చురుగ్గా స్పందించేందుకు సిద్ధంగా ఉన్నట్లు కేంద్ర రక్షణ శాఖ మంత్రి గారు స్పష్టంగా తెలిపారన్నారు . గతంలో జరిగిన సర్జికల్ స్ట్రైక్స్ కంటే గట్టగా బదులు ఖచ్చితంగా అందిస్తామని హెచ్చరించారు. ఈ దేశాన్ని ముట్టడి చేసే ప్రతి శత్రువు తమ చర్యలకు తగిన సమాధానం పొందక తప్పదని, ఈ సందర్భంగా దేశ ప్రజలందరూ మనకు రక్షగా ఉంటూ శత్రువులతో పోరాడే సైన్యం, పోలీసుల పక్షాన నిలవాలని, దేశ భద్రత కోసం ఐక్యంగా నిలవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షులు జింకా చంద్రశేఖర్, జిల్లా ఉపాధ్యక్షులు సాకే ఓబిలేసు, శంకర చంద్రశేఖర్, మైనార్టీ నాయకులు కృష్ణాపురం జమీర్, నబిరసూల్, జూటూరు వెంకటేష్, పోతుకుంట రాజు, నరేష్, కుంచపు, నారప్ప, రాధమ్మ, మహాలక్ష్మి, నాగరత్నమ్మ , నాగభూషణ, మల్లికార్జున, ఆదిమూర్తి, సోమ్లా నాయక్ , జింకా ప్రవీణ్, మహేష్, తదితరులు తదితరులు పాల్గొన్నారు.

## చేనేత కార్మికుడి అదృశ్యం...!

ధర్మవరం, ఏప్రిల్ 23(ప్రభాతవార్త)

పట్టణంలోని శాంతినగర్కుచెందిన షేక్ షెక్షా వలి(40) అదృశ్యమైనట్టు కేసు నమోదు చేసినట్టుటూటౌన్ సీఐ రెడ్డప్ప తెలి పారు. సీఐ తెలిపిన వివరాల మేరకు... షెక్షావలి మగ్గం నేస్తూ కుటుంబాన్ని పోషించుకునేవాడు. అయితే నేసిన చీరలకు గిట్టుబాటు రాక తెలిసిన వాళ్ల వద్దనుంచి అప్పులు చేశాడు. ఆ అప్పులు తీర్చలేక ఈనెల 16వతేదీ నుంచి ఇంటి నుంచి బయటకు వెళ్లాడు. తిరిగి రాకపోవడంతో బంధువులు, తెలిసిన వాళ్ల వద్ద నుంచి గాలించినా ప్రయోజనం లేదు. దీంతో బుధవారం షెక్షావలి భార్య షేక్ షంషాద్ పిర్యాదు మేరకు మిస్సింగ్ కేసు నమోదు చేశామని సీఐతెలిపారు.

## ప్రజాస్వామ్యంలో పత్రికా స్వేచ్ఛను కాపాడండి



జిల్లా ఎస్పీకి వినతి పత్రం అందజేస్తున్న దృశ్యం

పుట్టపర్తి రూరల్ ఏప్రిల్ 23 ప్రభావ వార్త :

ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛను కాపాడాలని, పాత్రికేయుల పై జరుగుతున్న దాడులను నివారించాలని, ఏపీయూడబ్ల్యూజేసీ సత్యసాయి జిల్లా నాయకులు జిల్లా ఎస్పీ వి రత్న కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏపీయూడబ్ల్యూజే అధ్యక్ష కార్యదర్శులు, పుల్లయ్య మరియు బాబు మాట్లాడుతూ సమాజంలో రోజురోజుకు పత్రిక రంగంపై దాడులు పెరిగిపోతున్నాయని, వాటిని అరికట్టాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉందన్నారు. ముఖ్యంగా మంగళవారం ఏలూరులోని సాక్షి ప్రాంతీయ కార్యాలయం ధ్వంసం చేయడంతో పాటు అక్కడే రిపోర్టర్ పైన భౌతిక దాడులు చేయడం సమంజసం కాదన్నారు. పాత్రికేయుల పైన తప్పుడు కేసులను బనాయిస్తే ప్రజాస్వామ్యానికి ఏ మాత్రం మంచిది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో పత్రిక స్వేచ్ఛను హరించే విధంగా ఏ ప్రభుత్వం వ్యవహరించకూడదన్నారు. కనుక రాష్ట్రంలో అన్ని జిల్లాల్లోని జర్నలిస్టులపై దాడుల నివారణ కమిటీని ఏర్పాటు చేసి భవిష్యత్తులో ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సాక్షి స్టాఫ్ రిపోర్టర్ రాజేష్, పాత్రికేయులు విజయ శేఖర్ రెడ్డి, గంగిరెడ్డి, కేశవరెడ్డి, ఉద్దండం చంద్రశేఖర్, నాగరాజు, రమణ, సతీష్, గంగాద్రి, తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాదులదాడికి నిరసిస్తూ కొవ్వొత్తులతో నిరసన...!

ధర్మవరం, ఏప్రిల్ 23(ప్రభాతవార్త)



అంబేద్కర్విగ్రహం వద్ద కొవ్వొత్తులతో నిరసన చేస్తున్న జనసేన నాయకులు

జమ్మూకాశ్మీర్లో సోమవారం పర్యాటకులపై జరిగిన ఉగ్రవాదుల దాడికి నిరసనగా జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆ పార్టీ నాయకులు కొవ్వొత్తులతో నిరసన చేశారు. బుధవారం రాత్రి స్థానిక కళాజ్యోతిసర్కిల్లో అంబేద్కర్ విగ్రహం వద్ద వారు కొవ్వొత్తులతో నిరసన చేపట్టారు. జమ్మూకశ్మీర్ పర్యాటకులపై దాడిచేయడం బాదాకరమన్నారు. ఉగ్రవాదులపై కేంద్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరించాలన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు బెస్తశ్రీనివాసులు, అడ్డగిరిశ్యాం కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఉగ్రవాద చర్యలను ఖండిస్తూ విశ్వహిందూ పరిషత్ ప్రజా సంఘాల ఆధ్వర్యంలో నిరసన



విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న కొవ్వొత్తుల ర్యాలీ

పెనుకొండ ఏప్రిల్ 23 ప్రభాతవార్త

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గామ్ ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ పట్టణంలో విశ్వహిందూ పరిషత్ మరియు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో కొవ్వొత్తుల శాంతి ర్యాలీ బుధవారం రాత్రి నిర్వహించారు. ఈ సందర్భంగా హిందూ సంఘాల నాయకులు మాట్లాడుతూ నిన్న జమ్మూ కాశ్మీర్ పర్యాటక ప్రాంతమైన పెహల్ గావ్ లో జరిగిన టెర్రరిస్ట్ దాడి లో అతి దారుణంగా ఐడి కార్డులు చెక్ చేసి హిందువులని నిర్ధారించుకుని ప్రత్యేకంగా ఒక మతాన్ని టార్గెట్ చేసి క్రూరంగా కాల్చి 27 మంది అమాయకపు హిందువులను చంపడం మరియు ఇటీవల కాలంలో పశ్చిమ బెంగాల్ నందు హిందువులను లక్ష్యంగా చేసుకొని వారిపై దాడులు చేయడం, వారి ఇళ్లను తగలబెట్టడం సొంత దేశంలోనే హిందువులను నిరాశ్రయులు చేసి శరణార్థులుగా మార్చడం చాలా దురదృష్టకరం అని ఇలా చెప్పుకుంటూ పోతే హిందువులను టార్గెట్ చేస్తూ లౌకిక ముసుగులో ఉన్న జిహాదీయులు నుండి హిందువులకు రక్షణ కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇటువంటి దాష్టిక చర్యలు పునరావృతం కాకుండా ఉండాలంటే హిందువులు అందరూ తమ కులాన్ని గడపలోనే వదిలే గడప దాటితే మేమంతా ఒక్కటే అన్నా నినాదాన్ని బలంగా వినిపించాలని తెలియజేశారు. ఈ సందర్భంగా కాగడాలు, కొవ్వొత్తులు వెలిగించుకొని కోటగోడ ఆంజనేయస్వామి గుడి దగ్గర నుంచి అంబేద్కర్ సర్కిల్ వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ ప్రఖండ అధ్యక్షులు వేద వ్యాస్ , ఎమ్మార్పీఎస్ రాయలసీమ జిల్లా కన్వీనర్ పెద్దన్న, డీపీఎంసీ మెంబర్ మూర్తి, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర కార్యదర్శి రామాంజనేయులు, బిజెపి నాయకులు ఎనుముల రామకృష్ణ, కళ్యాణ్ చక్రవర్తి, పూర్ణ రాము, త్రినాథ్, శ్రీనాథ్, రవి, డాక్టర్ రంగనాథ్, హరీష్, ప్రదీప్ మరియు హిందూ యువత పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## గ్రామ సందర్శన నేర నియంత్రణ కార్యక్రమాన్ని నిర్వహించిన డి.ఎస్.పి హేమంత్ కుమార్

### గొడవలకు దూరంగా ఉండండి...!

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని బడన్నపల్లి గ్రామంలో గ్రామ సందర్శన నేర నియంత్రణ లో భాగంగా బుధవారం ధర్మవరం డిఎస్పి హేమంత్ కుమార్ ఆధ్వర్యంలో రూరల్ ఎస్ ఐ శ్రీనివాసులు తమ సిబ్బందితో కలిసి గ్రామస్తులతో సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా డి యస్ పి హేమంత్ కుమార్ గ్రామస్తులతో మాట్లాడుతూ గ్రామంలో ప్రతి ఒక్కరు గొడవలకు దూరంగా ఉండాలని, పేకాటకు మద్యానికి బానిస కాకూడదని, వాటి వలన కలిగే దుష్ప్రయోజనాల గ్రామస్తులు ఆయన గుర్తు చేశారు. ఈ క్రమంలో భాగంగానే సైబర్ క్రైమ్, మరియు ట్రాఫిక్ రూల్స్ పైన, డ్రోన్ కెమెరా, డయల్ 100 మరియు మహిళలపై జరిగే నేరాలపైన గ్రామస్తులకు అవగాహన కలిగించడం జరిగింది. ఏదైనా సమస్య ఉంటే పోలీసులకు దృష్టికి తీసుకురావాలని డి.ఎస్.పి గ్రామస్తులకు తెలిపారు

## పట్టణ బిజెపి ఆధ్వర్యంలో కొవ్వొత్తుల ర్యాలీ



పట్టణంలో ర్యాలీ నిర్వహిస్తున్న బిజెపి నాయకులు

పుట్టపర్తి రూరల్ నవంబర్ 23 ప్రభాతవార్త:

జమ్మూ కాశ్మీర్ లోని పహల్గాం ఉగ్రవాదుల దాడిని ఖండిస్తూ పట్టణంలో బిజెపి నాయకులు బుధవారం సాయంత్రం కోత్తుల శాంతి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ నిన్న జమ్మూ కాశ్మీర్ పర్యటన ప్రాంతమైన పె హల్ గావ్ లో జరిగిన ఉగ్రవాదుల దాడిలో అతి దారుణంగా ఐడి కార్డులు చెక్ చేసి హిందువులను నిర్ధారించుకొని 27 మంది అమాయక హిందువులను చంపడం, వారి ఇళ్లను తగలబెట్టడం దయనీయమన్నారు. సొంత దేశంలోనే హిందువులకు రక్షణ లేకుండా పోవడం దురదృష్టకరమన్నారు. ఇలాంటి సంఘటనలో పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సంఘటనను నిరసిస్తూ స్థానిక హనుమాన్ సర్కిల్ నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు కొండమరాజు, టిడిపి జిల్లా కార్యదర్శి సమకోటి ఆదినారాయణ, బిజెపి నాయకుల హరికృష్ణ, జ్యోతి ప్రసాద్, బాలగంగాధర్, కత్తి రాజారెడ్డి, రామాంజనేయులు, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా గ్రేడ్ I పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా పుట్టినరోజు వేడుకలు

-హిదాయతుల్లా నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించిన సచివాలయ సిబ్బంది,



హిదాయతుల్లా కు పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలుపుతున్న సచివాలయ సిబ్బంది.



పుట్టినరోజు సందర్భంగా కేక్ కట్ చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

అనంత రూరల్ మండలం కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి హిదయ తుల్లా నిండు నూరేళ్ల ఆరోగ్యంగా జీవించాలని ఆ దేవున్ని కోరుకోవడం జరుగుతుందని తోటి ఉద్యోగులు, మిత్రులు, శ్రేయోభిలాషులు, పలువురు నాయకులు, పలువురు మీడియా మిత్రులు, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు తెలిపారు. బుధవారం అనంత రూరల్ మండలం కక్కలపల్లి క్లస్టర్ గ్రేడ్ 1 పంచాయతీ కార్యదర్శి హిదయతుల్లా కు మిత్రులు, తోటి ఉద్యోగులు, పలువురు నాయకులు సచివాలయ సిబ్బంది, పంచాయతీ వర్కర్స్ పుష్పగు చ్ఛాము అందజేసి అనంతరం ఆయనతో కేక్ కట్ చేయించి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు.

## రిపబ్లిక్ ఆన్ పార్టీ ఆఫ్ ఇండియా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గా జవ్వాజి ఫణీంద్ర కుమార్

అనంతపురం రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



నియమాక పత్రము అందుకుంటున్న ఫణీంద్ర కుమార్

విజయవాడ ఆర్ పీ ఐ ఏ రాష్ట్ర కార్యాలయం రిపబ్లికన్ పార్టీ ఆఫ్ ఇండియా రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా జవ్వాజి ఫణీంద్ర కుమార్ నియమితులయ్యారు. కేంద్రమంత్రి రాం దాస్ అత్వాలే.ఆ పార్టీ నేషనల్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డా ఎం వెంకట స్వామి ఆదేశాల మేరకు మంగళవా రం విజయ వాడలోని ఆ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర అధ్యక్షుడు కొమ్మా రెడ్డి బ్రహ్మానంద రెడ్డి చేతుల మీదుగా ఫణీంద్ర కుమార్ నియామ క పత్రాన్ని అందుకున్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన కేంద్ర మంత్రి అత్వాలే, నేషనల్ వర్కింగ్ కమిటీ ప్రెసిడెంట్ డా ఎం వెంకట స్వామి, దక్షిణ రాష్ట్రాల ప్రధాన కార్యదర్శి ఎన్ డి అజయ్ ప్రసన్న కు కృతజ్ఞతలు తెలిపారు అంబేద్కర్ ఆశయాలకు అనుగు ణంగా, పార్టీ బలోపేతానికి కృషి చేయడమే కాకుండా బుడుగు బలహీన వర్గాల సంక్షేమానికి చిత్త శుద్ధి తో పాటు పెడతానని చెప్పారు. రాజ్యాంగ పరిరక్షణకు శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని జవ్వాజి ఫణీంద్ర తెలిపారు ఈ కార్యక్రమం లో ఆర్ పి ఐ ఏపి రాష్ట్ర నాయకులు పత్తి పాటి రవి శంకర్, రాష్ట్ర లీగల్ సెల్ చైర్మన్ అడ్వకేట్ వై రమేష్ బాబు తదితరులు పాల్గొ న్నారు. అనంతపురము జిల్లా నివాసి విద్యావంతుడు అయిన ఫణీంద్రకుమార్‌కి ఆర్ పీ ఐ కమిటీ అనంతపురం జిల్లా నాయకులు కార్యకర్తలు శుభాకాంక్షలు తెలిపారు. త్వరలో అనంతపురము జిల్లా పర్యటన ఉంటుందన్నారు.

## పది లో మెరిసిన రైతుబిడ్డ తలారి లహరి

600 మార్కులకు గాను 542 మార్కులు సాధించిన తలారి లహరి.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



అనంతరం రూరల్ మండలం ఆలమూరు గ్రామానికి చెందిన రైతు దళారి చంద్రా రాయుడు, తలారి కుశల కుమారై తలారి లహరి శ్రీచైతన్య లో పదవ తరగతి చదువుతున్న 542 మార్కులు సాధించింది బుధవారం వెలువడిన ఫలితాలలో 600 మార్కులకు గాను 542 మార్కులు సాధించి ఏ గ్రేడ్ లో నిలిచింది. తెలుగు లో 97, ఇంగ్లీష్ లో 92, హిందీ 96, మ్యాథమెటిక్స్ లో 84, సైన్స్ లో 94, సోషల్ లో 79 మార్కులు సాధించింది. మొత్తం 600 మార్కులకు గాను 542మార్కులు సాధించి ఏ గ్రేడ్ లో ఫలితం సాధించింది. 542 మార్కులు సాధించడంతో తలారి లహరి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## పది లో మెరిసిన రమావత్ శ్రీ వర్ధన్ రాథోడ్

600 మార్కులకు గాను 585 మార్కులు సాధించిన రమావత్ శ్రీ వర్ధన్ రాథోడ్.

అనంతపురం రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



విద్యార్థితో కలిసి తల్లిదండ్రుల కేక్ కట్ చేస్తున్న దృశ్యం

అనంతరం రూరల్ మండలం రుద్రంపేట గ్రామానికి చెందిన శ్రీనివాస్ నాయక్ కుమా రుడు రమావత్ శ్రీ వర్ధన్ రాథోడ్ పదవ తరగతి చదువు తున్న 585 మార్కులు సాధించాడు. బుధవారం వెలువడిన ఫలితాలలో 600 మార్కులకు గాను 585 మార్కులు సాధించి ఏ గ్రేడ్ లో నిలిచింది. తెలుగు లో 98, ఇంగ్లీష్ లో 96, హిందీ 95, మ్యాథమెటిక్స్ లో 97, సైన్స్ లో 100, సోషల్ లో 99 మార్కులు సాధించాడు. మొత్తం 600మార్కులకు గాను 585మార్కులు సాధించి ఏ గ్రేడ్ లో ఫలితం సాధిం ఛాడు. రమావత్ శ్రీ వర్ధన్ రాథోడ్ 585 మార్కులు సాధించడం తో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు ఆనందం వ్యక్తం చేశారు.

## కేజీబీవీలో పోస్టులకు దరఖాస్తు చేసుకోండి

అనంతపురం రూరల్, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

అనంతపురం రూరల్ మండలంలోని కేజీబీవీ పాఠశాలలో అసిస్టెంట్ కుక్ 3 పోస్టులు ఖాళీగా ఉన్నాయని అర్హులైన మహిళా అభ్యర్థుల దరఖాస్తు చేసుకోవాలని ఎంఈఓ1 ఇ. వెంకటస్వామి మరియు ఎంఈఓ 2 జే సరిత రాణి మంగళవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. కావున ఆసక్తిగల మహిళా అభ్యర్థులు ఈనెల 30వ తేదీలోగా మండలంలోని విద్యాశాఖ అధికారి కార్యాలయంలో తమ దరఖాస్తులను అందజేయాలని కోరారు. పై పోస్టుకు కేవలం స్థానిక మహిళలు స్థానిక గ్రామం మండలం,మాత్రమే దరఖాస్తు చేసుకోవాల్సిందిగా తెలిపారు. కేవలం అనంతపురం మండలం నివాసితులు మాత్రమే అర్హులని మండల విద్యాశాఖ అధికారి వెంకటస్వామి పేర్కొన్నారు.

## మండల వ్యాప్తంగా 10లో 49.06 శాతం ఉత్తీర్ణత

చెన్నేకొత్తపల్లి, ఏప్రిల్, 23(ప్రభాతవార్త

మండలం లోని తొమ్మిది జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 430మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 211మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు 219 మంది ఫెయిలు కాకా మండలంలో 49. 0 6 శాతం ఉత్తీర్ణత సాధించారు మండలంలోని చెన్నేకొత్తపల్లి లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 66 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా, కేవలం ఎనిమిది మంది మాత్రమే ఉత్తీర్ణత సాధించారు,సికె పల్లి లోని మోడల్ హై స్కూల్ నుండి 65 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 32 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు అదేవిధంగా సికేపల్లి కేజీబీవీ నుండి 39 మంది పరీక్షలు రాయగా26 మంది ఉత్తీర్ణులయ్యారు న్యామద్దల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 44 మంది పరీక్షలు రాయగా 17 మంది ఉత్తీర్ణత సాధించారు కనుముక్కల 74 మంది రాయిగా55 ఉత్తీర్ణులయ్యారు మేడాపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 93మంది పరీక్షలు రాయిగా 50 మంది ఉత్తీర్ణత సాధించారు, వెంకటాంపల్లిజిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి 24 మంది పరీక్షలు రాయిగా పది మంది ఉత్తీర్ణత సాధించారు వెల్దుర్తి పాఠశాల నుండి 14 మంది పరీక్షలు రాయిగా 12 మంది ఉత్తీర్ణతసాధించారు నాగసముద్రం నుండి11 మంది పరీక్షలు, రాయగా ఒక్కరు మాత్రమే ఉత్తీర్ణత సాధించారు చెన్నెకొత్తపల్లి మండలంలోని మేడాపురం , జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి పిక్కిలి యశ్విని 577మార్కులు, కనుముక్కల జిల్లా పరిషత్ హై స్కూల్ నుండి సాధించి జి చరణ్ 577మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారు న్యా మద్దల నుండి కే నరేంద్ర 571 మార్కులు సాధించి ద్వితీయ స్థానం మేడాపురం నుండి జే.ప్రశాంత్ 566 మార్కులు సాధించారు తృతీయ స్థానంలో నిలిచారు మండలంలో430 మంది పరీక్షలు రాయగా211 మంది ఉత్తీర్ణత సాధించారని, అధికారులు తెలిపారు మండలం మొత్తం49.060 శాతం ఉత్తీర్ణత సాధించారన్నారు.

## గొలుసు దొంగలు అరెస్టు..!

మడకశిర టౌన్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త

కొంతకాలంగా ఒంటరి మహిళలకు కునుకు లేకుండా చేస్తున్న చైన్ స్నాచర్లను పోలీసులు అరెస్టు చేశారు. ఇటీవల గొలుసు దొంగతనాలు బాగా పెరిగిన విషయం తెలిసిందే.మహిళలకు బయటికెళ్లాలంటే భయపడే పరిస్థితి నెలకొంది.ఈ నేపథ్యం లో 4. మందిని చైన్ స్నాచర్లను అరెస్టు చేసి రూ లక్షకు పైగా విలువ చేసే బంగారు నగలు, ఒక సెల్ ఫోన్ , మోటరు సైకిళ్ల స్వాధీనం చేసుకున్నట్లు ట్రైని డీఎస్పి ఉదయ్ పావని, అర్బన్ సిఐ నగేష్ బాబులు తెలిపారు. పట్టణంలోని స్థానిక పోలీస్ స్టేషన్లో బుధవారం సాయంత్రం అర్బన్ సిఐ నగేష్ బాబు వివరాలను వెల్లడించారు. మడకశిర మండల పరిధిలోని కల్లుమరి గ్రామ సమీపంలోఖి ఈనెల 18వతేది ఓ మహిళ మెడలో గొలుసు ను ఆమె భర్త వెండి గొలుసు ఒక సెల్ ఫోన్ ను లాక్కెళ్లారు కల్లుమరి గ్రామ సమీపంలో భర్త ఈడిగ శ్రీనివాసులు. భార్య సుహాసిని ఇద్దరు వేకువజామున పొలం దగ్గరకు వెళ్తుండగా గుర్తు తెలియని దుండగులు మహిళ మెడలోనుంచి చైన్ లాక్కెళ్తుండం స్థానిక పోలీస్ స్టేషన్లో పోలీసులకు ఫిర్యాదు చేశారు. అర్బన్ సీఐ ఖినగేష్ బాబు కేసును నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.(1) హరీష్ ఖి కర్ణాటక ప్రాంతం బేడత్తూర్ గ్రామం రమేష్ ఖి కళ్ళుమరి గ్రామం రాకేష్ బాబు, కర్ణాటక ప్రాంతం నల్లి కామనహళ్లి గ్రామం. అరవింద్ శ్రీ రంగరాజు పల్లి గ్రామం పరిగిమండలం నలుగురు ముద్దాయిలను బుధవారం అరెస్టుచేసి మాంగల్యం చైన్, ఒక సెల్ ఫోను. ఒక మోటరు సైకిల్ స్వాధీనం చేసుకున్నారు. ముద్దాయి హరీష్ పై రౌడీ షీటర్ ను ఓపెన్ చేస్తున్నామని, నలుగురు బుద్దాయిలను రిమాండ్ కు పంపిస్తున్నామని ట్రైనీ డీఎస్పి ఉదయ్ పావని ,అర్బన్ సీఐ, నగేష్ బాబులు పేర్కొన్నారు, ఈ కేసును చేదించడంలో పాల్గొన్న ఏఎస్ఐ ముత్యాలప్ప, హెడ్ కానిస్టేబుల్ సుందరం, కానిస్టేబుల్ అవినాష్, హోంగార్డులు బసవరాజు, నారాయణప్ప,ఆత్మ, రంగస్వామి బాలరాజు రంగప్ప తదితరులు పాల్గొన్నారు.

## గత సంవత్సరం కంటే పది శాతానికి పైగా తగ్గిన ఉత్తీర్ణత శాతం

ఫలితాల్లో సత్తా చాటిన బాలికలు,



జి. విశ్వతేజ , జై. దుర్గేశ్వరి , ఏ. శరణ్య

తాడిమర్రి ఏప్రిల్ 23 (ప్రభాతవార్త)

బుధవారం ప్రభుత్వం విడుదల చేసిన 10,వ తరగతి పరీక్ష, ఫలితాలలో 60 శాతం మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. నార్సింపల్లి జేవీఎంఆర్డిటి,పాఠశాలతో పాటు మండలంలోని కునుకుంట్ల, దాడితోట,పి న్నదరి, తాడిమర్రి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల్లో మొత్తం 221, మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవగా వారిలో 132 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు. ఫలితాలలో బాలికలు మంచి మార్కులు సాధించి తమ సత్తా చాటారు. జేవీఎం ఆర్‌డిటి పాఠశాలకు చెందిన వై,భవ్యశ్రీ 568, మార్కులు ఎం భవిత 554, మార్కులు డి,భవిత 554, మార్కులు బి,సుకన్య 551 మార్కులు సాధించారు. అలాగే తాడిమర్రి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి ,విశ్వతేజ 544, మార్కులు డి,దుర్గేశ్వరి 539 మార్కులు అలాగే తాడిమర్రి కస్తూరిబా గాంధీ పాఠశాలకు చెందినఏ,శరణ్య 534 మార్కులు సాధించి తమ సత్తా చాటుకున్నారు. మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థిని విద్యార్థులకు ఎంఈఓ కృష్ణమోహన్ తోపాటు పాఠశాలల ఉపాధ్యాయులు తల్లిదండ్రులు అభినందనలు తెలిపారు.

## తొగట వీర క్షత్రియ వంశంలో మెరిసిన ఆణిముత్యం

శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థిని గీతామాధురి 579 మార్కులతో ఉత్తీర్ణత

సోమందేపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త



విద్యార్థిని గీతామాధురి

సోమందేపల్లి మండల కేంద్రంలో మాస్టర్ వీవర్ చింత సురేష్,, అనురాధ దంపతుల కుమార్తె గీతా మాధురి పదవ తరగతి పరీక్ష ఫలితాలలో 579 మార్కులు సాధించి ఆణిముత్యంల నిలిచింది. జిల్లా కేంద్రమైన అనంతపురంలో శ్రీ చైతన్య పాఠశాలలో పదవ తరగతి అభ్యసిస్తూ మండలానికి స్ఫూర్తిదాయకంగా గణనీయమైన మార్కులు సాధించి అందరి మన్ననలు పొందింది. ఫలితాలలో ఫస్ట్ లాంగ్వేజ్ లో వందకు వంద, సెకండ్ లాంగ్వేజ్ లో 94, థర్డ్ లాంగ్వేజ్ లో 90, గణితంలో 95, సైన్స్ లో 100కు 100, సోషల్ లో వందకు వంద ఉత్తీర్ణత సాధించి అబ్బురపరిచింది. ఈ సందర్భంగా విద్యార్థిని మాట్లాడుతూ తల్లితండ్రుల ఆశయాలు కనుగుణంగా, తాను పుట్టిన ప్రాంతానికి పేరు తెచ్చే విధంగా భవిష్యత్తులో మంచి చదువులు చదువుతానని, ప్రజల కోసం పనిచేస్తా నని పేర్కొన్నారు.

## నేడు పంచాయతీరాజ్ దినోత్సవం ప్రత్యేక గ్రామసభ

-మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

జాతీయ పంచాయతీరాజ్ దినోత్స వం సందర్భంగా పట్టణంలోని మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయం ఆవరణంలో ఈనెల 24వ తేదీ గురువారం ఉదయం 11 గంటలకు ప్రత్యేక గ్రామసభ జరుగుతుందని పంచాయతీ కార్యదర్శి ఎ.గౌస్‌సాహెబ్ బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. గ్రామ సర్పంచ్ మీనుగ లలిత అధ్యక్షతన జరిగే గ్రామసభకు ప్రజాప్రతినిధులు, ప్రజలు అందరూ హాజరు కావాలని కోరారు.

## ఉగ్రవాదుల దాడిలో పర్యాటకులు చనిపోవడం బాధాకరం...!

ధర్మవరం,ఏప్రిల్ 23(ప్రభాతవార్త)



జెండా విష్కరణ చేస్తున్న జనసేన రాష్ట్ర ప్రధానకార్యదర్శిచిలకం మధుసూదన్‌రెడ్డి

జమ్మూకశ్మీర్లో పర్యాటకులపై ఉగ్రవాదుల దాడిలో 28 మంది చనిపోవడం బాధాకరమని జనసేన పార్టీ రాష్ట్ర ప్రధానకార్యదర్శి చిలకం మధుసూదన్ రెడ్డి పేర్కొన్నారు. రాష్ట్ర డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో పార్టీ జెండాను ఆవిష్కరించచారు. అనంతరం చిలకం మధుసూదన్రెడ్డిమాట్లాడుతూ.. ఉగ్రవాదుల దాడిలో 28మంది చనిపోవడం దారుణమని, అమాయకులపై దాడులు ఆగమనీయమని ఉగ్రవాదంపై కఠినంగా వ్యవహరించాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు.

## మండలంలో టెన్త్ లో 65.62 శాతం ఉత్తీర్ణత

కనగానపల్లి ఏప్రిల్ 23 ప్రభావతవార్త

పదో తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలో 65.62 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖ అధికారి అరుణమ్మ తెలిపారు. మండలంలో ఆరు ప్రభుత్వ హైస్కూలు, మోడల్ స్కూలు, కేజీబీవీ స్కూలు, ఇమ్మాక్యులేట్ హార్ట్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్ విద్యార్థులు మండల వ్యాప్తంగా 317 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 208 మంది విద్యార్థులు పాసయ్యారు. 108 మంది విద్యార్థులు ఫెయిలయ్యారు. మామిళ్ళపల్లి హైస్కూల్ నందు 27 మంది విద్యార్థులు పరీక్షలు రాయిగా 17 మంది పాస్ కాగా పదిమంది ఫెయిల్ అయ్యారు. 62.96 ఉత్తీర్ణత సాధించారు. కనగానపల్లి హైస్కూల్లో 36 మంది విద్యార్థులు పరీక్షలు హాజరుకాగా 18 మంది పాస్ 18 మంది ఫెయిల్ అయ్యారు. 50 ఉత్తీర్ణత సాధించారు. తగరకుంట హైస్కూల్లో 53 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 25 మంది పాస్ 28 మంది ఫెయిల్ 47.17 ఉత్తీర్ణత సాధించారు. మద్దుల చెరువు హైస్కూల్లో 23 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 13మందిపాస్ 10 మంది ఫెయిల్ 56.52 ఉత్తీర్ణత సాధించారు. ముత్తవకుంట్ల హైస్కూల్ 11 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ఏడు మంది పాస్ నలుగురు ఫెయిల్ 63.64 ఉత్తీర్ణత సాధించారు. వేపకుంట హైస్కూల్ 6 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా ముగ్గురు పాస్ ముగ్గురు ఫెయిల్ 50శాతం ఉత్తీర్ణత సాధించారు. మోడల్‌స్కూల్లో 76మంది పరీక్షలు రాయిగా 49 పాస్ 27 మంది ఫెయిల్ 64.47 ఉత్తీర్ణత సాధించారు. కేజీబీవీ స్కూల్ 40 మంది రాయగా 33 పాస్ 7 మంది ఫెయిల్ 82.50 ఉత్తీర్ణత సాధించారు ఇమాక్యులేట్ హార్ట్ ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ స్కూల్ 45 మంది పరీక్షలు రాయగా 43 మంది పాస్ ఇద్దరు ఫెయిల్ 95. 56 ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ అరుణమ్మ తెలిపారు.

## కొత్తచెరువు మండలం లో పదిలో 84.35 శాతం ఉత్తీర్ణత.

కొత్తచెరువు ఏప్రిల్ 23 ప్రభాతవార్త.

కొత్తచెరువు మండల టాపర్ ఎస్వీ అమృత వర్షిని 590 మార్కులు మండలంలో మొత్తం 440 మంది విద్యార్థులు పదో తరగతి పబ్లిక్ పరీక్షలు రాయిగా వారిలో 371 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు ఉత్తీర్ణత శాతం 84.32 నమోదు కావడం జరిగిందనిమండల విద్యాశాఖ అధికారి జయచంద్ర తెలిపారు మండలంలో మొత్తం ఏడు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో, నాలుగు ప్రైవేట్ పాఠశాలలు ఉన్నాయి వీటిలో నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ విద్యార్థిని ఎస్ వి అమృత వర్షిని 590 మార్కులు సాధించి మండల టాపర్ గా నిలిచారు నారాయణ ఇంగ్లీష్ మీడియం స్కూల్ ,విశ్వభారతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ పది ఫలితాల్లో 100 ఉత్తీర్ణత సాధించాయి శ్రీ చైతన్య ఇంగ్లీష్ మీడియం విద్యార్థిని ఎం సాయి అస్మిత్, 585 మార్కులు, ఎం సాయి హైందవి 585 మార్కులు సాధించారు మండలంలో కేశవరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 93.10 శాతం ఉత్తీర్ణత టాప్ లో నిలిచింది 29 మంది విద్యార్థులకు గాను 27 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు సీసంతోష్ 581 మార్కులు సాధించారు ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మండలంలో 80.49 ఉత్తీర్ణత సాధించి ద్వితీయ స్థానంలో నిలిచింది 41 మంది విద్యార్థులకు 33 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు జహీర్ భాష 583 మార్కులు జగన్మోహన్ రెడ్డి,575 మార్కులు సాధించారు 10 తరగతి పరీక్ష ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థిని విద్యార్థులను జిల్లా విద్యాశాఖ అధికార జీ కృష్ణప్ప మండల విద్యాశాఖ అధికారి జయచంద్ర ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం విద్యార్థిని విద్యార్థులను అభినందించారు

## పది పరీక్ష ఫలితాలలో పిసిఎంఆర్ విద్యార్థులు విజయభేరి

ధర్మవరం రూరల్ ఏప్రిల్ 23 ప్రభాతవార్త

మండల పరిధిలోని నాగులూరు గ్రామ వద్ద పిసిఎంఆర్ కాన్సెప్ట్ స్కూల్ నందు బుధవారం వెలువడిన పది పరీక్ష ఫలితాలలో విద్యార్థులు విజయ బేరి మోగించారని ఆపాఠశాల ప్రిన్సిపల్ నరేష్ కుమార్‌రెడ్డి తెలియజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాఠశాల మొదటి స్థానంలో 600 కి 595 రిత్విక్ రాయల్ సాధించగా రెండవ స్థానంలో 600 కి 589 గంగా భవాని సాధించగా మూడవ స్థానంలో చరణ్ రెడ్డి, లిఖిత్ 600 గాను 585 మార్కులు సాధించారు. ఈ విజయానికి సహకరించిన ఉపాధ్యాయ బృందానికి విద్యార్థుల తల్లిదండ్రులకు పాఠశాల మేనేజింగ్ డైరెక్టర్ రూప రాజా హర్ష, నాగ మోహన్ రెడ్డి, అభినందనలు తెలిపారు.

## అగళి మండలంలో సత్తా చాటిన 10వ తరగతి విద్యార్థులు

అగళి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



అగళి మండలం బిసి బాలుర వసతి గృహాల్లో 20 మంది విద్యార్థులు ఉండగా 16 మంది ఉత్తీర్ణులై 80 శాతం ఉత్తీర్ణత సాధించారు. అగళి హాస్టల్‌లో శ్రీనాథ్ 509 మార్కులు సాధించినట్లు సికిందర్ బాషా తెలిపారు. అదే విధంగా మధూడి బాలుర వసతి గృహంలో 31 మందికిగాను 26 మంది ఉత్తీర్ణత సాధించి 84 శాతం ఫలితం వచ్చింది. రనిత్‌కుమార్ 548, కె.విశ్వనాథ్ 569, మురళీమోహన్ 521, జె.విశ్వనాథ్ 522, అగళి ఉన్నత పాఠశాలలో సుల్తాన్ 521, 54 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు హెచ్ఎం వరదరాజులు తెలిపారు. మధూడి ఉన్నత పాఠశాలలో 75శాతం, ఇనగలూరు ఉన్నత పాఠశాలలో అమృత 569/600 మార్కులతో 63 శాతం, ఆర్‌జె హళ్లి ఉన్నత పాఠశాలలో 62 శాతం, పి.బ్యాడిగెర ఉన్నత పాఠశాలలో 70 శాతం, ఇరిగేపల్లి ఉన్నత పాఠశాలలో 67 శాతం, అగళి ఆదర్శపాఠశాలలో 79 శాతం, కెజిబివి అగళిలో 83 శాతం, ఉత్తీర్ణత సాధించినట్లు ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు తెలిపారు. మహ్మద్ యాసిన్ 527, దీపక్‌నాయక్ 543 మార్కులు సాధించినట్లు తెలిపారు. అమ్మాజి 522, సాయిదీపిక519, చందన 518 మార్కులు సాధించినట్లు ప్రిన్సిపాల్ జాఫర్ తెలిపారు.

## 10వ తరగతి ఫలితాల్లో మండల టాపర్‌గా కె.జ్యోతి

గుంతకల్లు, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



మండల టాపర్‌గా నిలిచిన కె.జ్యోతి

10వ తరగతి పరీక్షా ఫలితాల్లో మండలంలోని కసాపురం గ్రామానికి చెందిన కె.జ్యోతి 584/600 మార్కులు సాధించి మండల టాపర్‌గా నిలిచింది. కసాపురం గ్రామంలోని ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన కె.జ్యోతి 10వ తరగతి ఫలితాల్లో ఉత్తమ ఫలితాలు సాధించడం పట్ల మండల విద్యాధికారులు మస్తాన్‌రావు, సుబ్బరాయుడులు విద్యార్థినికి అభినందనలు తెలిపారు.

## 50శాతం రాయితీతో సమీకృత దాణా

- పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



విలేఖరులతో మాట్లాతున్న పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్

పాడి రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 50శాతం రాయితీతో సమీకృత దాణాను అందిస్తుందని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని పశుసంవర్ధకశాఖ డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ జి.వెంకటేష్ కోరారు. బుధవారం ఆయన స్థానిక విలేఖరులతో మాట్లాడుతూ 50 కేజీల దాణా సంచి పూర్తి ధర 1,110 రూపాయలు కాగా ప్రభుత్వం 555 రూపాయలు రాయితీ ఇస్తోందని మిగిలిన 555 రూపాయలను రైతు చెల్లించాల్సి ఉంటుందన్నారు. దాణా అవసరమైన పాడి రైతులు రైతు సేవా కేంద్రాల్లోగాని, పశు వైద్యాధికారినిగాని సంప్రదించాలని సూచించారు. భారత్ పశుధన్ యాప్‌లో రైతు పేరు నమోదు అయి ఉండాలని, పశువులకు టీకాలు వేసి ఉండాలని, కేవలం తెల్ల రేషన్ కార్డు కల్గిన పాడి రైతులకు మాత్రమే ప్రారంభంగా ఒక్క రైతుకు ఒక్క బ్యాగ్ మాత్రమే అందించడం జరుగుతుందన్నారు.

## నాటుసారా తయారీ, విక్రయాలు జరుగకుండా నిఘా పెట్టండి

- ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ఉరవకొండ ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేసి సిబ్బందికు సూచనలు ఇస్తున్న ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య

నాటు సారా తయారీ, విక్రయాలను అరికట్టడానికి పూర్తిగా నిఘా పెట్టాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ జిల్లా డిప్యూటీ కమీషనర్ నాగమద్దయ్య నాచించారు. బుధవారం ఆయన ఉరవకొండ పట్టణం లోని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్‌ను తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎక్సైజ్ నేరాలపై సిబ్బందితో సమీక్ష నిర్వహించారు. నవోదయం కార్యక్రమంలో భాగంగా నాటుసారాను పూర్తిగా అరికట్టి సరిహద్దు ప్రాంతాల్లో పటిష్ట నిఘా పెట్టాలని సూచించారు. కర్నాటక ప్రాంతం నుంచి వచ్చే అక్రమ మద్యం అమ్మకాలను నిరోధించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు ఎన్‌ఫోర్స్‌మెంట్ ఏఈఎస్ శ్రీరామ్, ఉరవకొండ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ రవికుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్ వీరాస్వామి తదితరులు ఉన్నారు.

## కర్నాటకలో బ్రాహ్మణ విద్యార్థులపట్ల అమానుష ప్రవర్తన దారుణం

- ఉరవకొండ బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య ప్రతినిధులు

ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



సమావేశం అనంతరం మాట్లాడుతున్న బ్రాహ్మణ సేవా సంఘం సమాఖ్య పెద్దలు

కర్నాటక రాష్ట్రంలోని బీదర్, తీర్థహళ్లి, షిమోగా తదితర పట్టణాల్లోజరిగిన సెట్‌పరీక్ష సెంటర్లలో పరీక్షకు హాజరైన బ్రాహ్మణ విద్యార్థులపట్ల అమానుషంగా ప్రవర్తించి వారు ధరించిన గాయత్రి మాత స్వరూపమైన యజ్ఞోపవీతంలను కత్తిరించి చెత్త కూండీలో పడవేయడం అత్యంత దారుణమని ఉరవకొండ బ్రాహ్మణ సేవాసంఘం సమాఖ్య అధ్యక్షులు కె.ఎల్.కాంతారావు ఆవేదన వ్యక్తం చేశారు. పట్టణంలోని సుబ్రమణ్యేశ్వరస్వామి ఆలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేఖరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. హిందూ సనాతన ధర్మం యొక్క ప్రతినిధులు అయిన బ్రాహ్మణ విద్యార్థులపట్ల అనైతికంగా హిందూ మత వ్యతిరేక ధోరణితో బ్రాహ్మణ విద్యార్థులు పరీక్షలకు హాజరు కాకుండా చేసే కుట్రగా ఈ ఘటన కనిపిస్తోందన్నారు. కర్నాటక ప్రభుత్వం వెంటనే స్పందించి ఈ విషయమై న్యాయ విచారణ జరిపించి తప్పు చేసిన వారిని కఠినంగా శిక్షించి యజ్ఞోపవీతం తీస్తున్నారని భయంతో పరీక్షకు హాజరుకాని విద్యార్థులకు, యజ్ఞోపవీతం తొలగించారన్న వేదనతో పరీక్ష రాయలేని విద్యార్థులకు తిరిగి పరీక్ష నిర్వహించాలని వారు డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో సమాఖ్య కార్యదర్శి ఫణిరాజాచార్, ఉపాధ్యక్షులు మోకా గుండప్ప, కోశాధికారి కరణం రఘు, యువజన విభాగం రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ బ్రాహ్మణ ప్రచార కార్యదర్శి డాక్టర్ కె.కె.ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్‌సి కార్పోరేషన్ రుణాల కోసం దరఖాస్తు చేసుకోండి

-ఎంపిడిఒ నరేంద్రకుమార్

గోరంట్ల, ఏప్రిల్ 23 ప్రభాతవార్త



ఎంపిడిఒ నరేంద్రకుమార్

జిల్లా కలెక్టర్ టి.ఎస్ చేతన్ ఆదేశాల మేరకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఎస్‌సి కార్పోరేషన్ ద్వారా 2025-26 ఆర్థిక సంవత్సరానికి గాను ఎస్‌సి కులం వారు ఎస్‌సి కార్పోరేషన్ ద్వారా రుణాల కొరకు ఆయా బ్యాంకుల వారీగా టార్గెట్లను నిర్దేశించినట్లు ఎంపిడిఒ నరేంద్రకుమార్ తెలిపారు, కావునా మండలంలోని ఆసక్తిగల వారు ఎస్‌సి కార్పోరేషన్‌లో రుణాల కోసం వెంటనే దరఖాస్తులు చేసుకొని కార్యాలయంలో అందచేయాలని ఆయన కోరారు.

## రాష్ట్రంలో దళితులపై దాడి, కాశ్మీర్‌లో



వైకాపా కార్యకర్తలు నిరసన వ్యక్తం చేస్తున్న దృశ్యం

## మతోన్మాదశక్తుల దాడిపై వైకాపా నిరసన

గుత్తి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త

రాష్ట్రంలో పిఠాపురంతో పాటు పలుచోట్ల దళితులపై దాడులకు పాల్పడుతున్నారని, కాశ్మీర్‌లో మతోన్మాదులు విచక్షణా రహితంగా కాల్పుల కు పాల్పడుతున్నారని నిరసిస్తూ బుధవారం వైకాపా పార్టీ ఆధ్వర్యంలో ఆ పార్టీ కార్యకర్తలు నిరసన కార్యక్రమాలు చేపట్టారు. ఈ సందర్భంగా అంబేద్కర్ విగ్రహానికి వినతిపత్రం సమర్పిస్తూ దేశంలో లౌకిక వాదాన్ని, సామ్యవాదాన్ని పరిరక్షించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పార్టీ కన్వీనర్లు మధుసూదన్‌రెడ్డి, మల్లికార్జున, గంగరాజు, కౌన్సిలర్లు వరదరాజులు, రమణ, శివరాం, ఫారుక్, నాయకులు హుస్సేన్‌పీరా, భీమలింగ, నాగేంద్ర బాబు, సునీల్‌కుమార్, ప్రవీణ్‌కుమార్, గురుప్రసాద్, రమేష్‌రెడ్డి, మున్నా, బ్రహ్మకుమార్, మధు, అబ్దుల్, రావు, వీరాంజి తదితరులు పాల్గొన్నారు.

09ATP27_09ATP27.qxd 23-04-2025 PM 10:52 Page 1



# జిల్లాలో పదో తరగతి ఫలితాల్లో 74.79 శాతము ఉత్తీర్ణత

**కొత్తచెరువు ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

శ్రీసత్యసాయి జిల్లాలో 2025 విద్యా సంవత్సరం 10వ తరగతి పబ్లిక్ పరీక్షా ఫలితాల్లో జిల్లాలో 74. 79 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారని డి ఈఓజి కృష్ణప్ప తెలిపారు జిల్లాలో మొత్తం 21 084 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 15768 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు వీరిలో బాలురు 10901గాను7719 పాసయ్యారు ఉత్తీర్ణతశాతం 70.81 నమోదయింది బాలికలు జిల్లాలో మొత్తం 10183 గాను 8049 మంది పాసయ్యారు ఉత్తీర్ణత శాతం78.14 గా నమోదయింది జిల్లాలో 16 మంది విద్యార్థులు టాప్ స్కోర్స్ సాధించారు పరిగి మండలం ఏపీఆర్ఎస్ విద్యార్థిని దూదేకుల ఆఫ్రిద్ 595మార్కులు సాధించారు అలాగే బుక్కపట్నం బాలుర ఉన్నత పాఠశాల విద్యార్థి బండ్ల హరీష్ 594 మార్కులు సాధించార్థుఅలాగే జిల్లాలో ఓపెన్ స్కూల్ 2025 ఫలితాల్లో. ఓపెన్ ఇంటర్ 1387 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 593 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించారు ఉత్తీర్ణత శాతం 42.75 నమోదయింది, అలాగే ఓపెన్ టెన్త్ ఫలితాల్లో జిల్లాలో మొత్తం 605 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 201 ఉత్తీర్ణత సాధించారు ఉత్తీర్ణత శాతం 33.22 నమోదయింది కేజీబీవీ లో 10వ తరగతి ఫలితాలు.. శ్రీ సత్య సాయి జిల్లాలో మొత్తం30 కేజీబీవీల్లోనీ బాలికలు అత్యుత్తమ ఫలితాలు సాధించారు రోద్దం కస్తూరి బాలికల విద్యాలయంలో 39మంది విద్యార్థులకు గాను 39 మంది విద్యార్థులు పాస్ అయ్యారు ఉత్తీర్ణతశాతం 100 నమోదయింది అలాగే నంబుల పూల కుంట కస్తూరి బాలికల విద్యాలయంలో 37మంది విద్యార్థినులుకి గాను 23 మంది ఉత్తీర్ణత సాధించారు. ఉత్తీర్ణత శాతం 62.14గా నమోదయింది జిల్లాలో అమరాపురం కేజీబీవీ విద్యార్థిని అక్షిత586 మార్కుల టాప్‌లో నిలిచింది గాండ్లపెంట కేజీబీవీ విద్యార్థిని తేజశ్రీ 574 మార్కులు సాధించారు, రామగిరి కేజీబీవీ విద్యార్థిని సీహ్ అహల్య 572 మార్కులు సాధించారు రీకౌంటింగ్ కొరకు 500 రూపాయలు రుసుము ఒక్కొక్క సబ్జెక్టుకి ఈనెల 24వ తేదీ నుంచి మే 1 వతేదీ లోపు చెల్లించాలి రీ వెరిఫికేషన్ ద్వారా జవాబు పత్రం నకలు కావలిసిన వారు ఒక్కొక్క సబ్జెక్టుకు 1000 చొప్పున 24 నుంచి మీ 1వ తేదీ లోపు చెల్లించాలని ఏసి లాజర్ తెలపారు

# పిన్నదరి గ్రామంలో కలిసికట్టుగా వనభోజనం మహోత్సవం



గ్రామ దేవి దేవతలకు పూజలు చేస్తున్న గ్రామస్తులు

**తాడిమర్రి ఏప్రిల్ 23 (ప్రభాతవార్త)**

మండల పరిధిలోని పిన్నదరి గ్రామములో వనభోజనం మహోత్సవ కార్యక్రమము అంగరంగవైభవంగా జరిగినది. శ్రీరామనవమి తర్వాత గ్రామంలో ఆనవాయితీ ప్రకారం ఒకరోజు వనమహోత్సవ కార్యక్రమం జరుపుకోవడం ఆచారం.పిన్నదరి గ్రామ కట్టుబాటు ప్రకారం ఉదయం 7 గంటలకు గ్రామంలో ఉన్న రామస్వామి అంతకల్లప్ప స్వామి ఉత్సవ విగ్రహాలను గ్రామస్తులతో పాటే వనవాసం చేసి తిరిగి సాయంకాలం ఆరు గంటలకు ఉత్సవ విగ్రహాలను గ్రామంలోకి తీసుకొచ్చేంత వరకు ఎవరు గ్రామం లోకి రాకూడదని ఆచారం. ఆచారం ప్రాకారం బుధవారం విగ్రహాలకు మాజీ గ్రామ సర్పంచ్ విశ్వనాథ్ గ్రామ దేవతలకు పూజలు చేసి గ్రామంలోకి ఆహ్వానించారు.ఎటువంటి అవాంతరాలులేకుండా సంతోషంగా వనభోజన హోత్సవాన్ని కార్యక్రమాన్ని గ్రామస్తులంతా కలిసి మెలిసి జరుపుకున్నారు

# టెన్త్ లో మోడల్ స్కూల్ విద్యార్థులు 64.47 ఉత్తీర్ణత

**కనగానపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



ప్రేక్షిత , బిల్లే సౌజన్య , నాగ యశ్వంత్

10వ తరగతి పరీక్షా ఫలితాల్లో మోడల్ స్కూల్ విద్యార్థులు ప్రతిభ చూపారని మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ రవి కిరణ్ తెలిపారు. 76 మంది విద్యార్థులు పరీక్షలు రాయగ 49 మంది విద్యార్థులు పాస్ 27 మంది విద్యార్థులు ఫెయిల్ అయ్యారు. 64. 47 విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్లు ప్రిన్సిపల్ రవి కిరణ్ తెలిపారు. స్కూల్ ఫస్ట్ టాపర్ ప్రేక్షిత 563 మార్కులు సాధించగా సెకండ్ టాపర్ బిల్లే సౌజన్య 540 మార్కులు సాధించింది. థర్డ్ టాపర్ నిచ్చెన మెట్ల నాగయశ్వంత్ 531 మార్కులు సాధించారని ప్రిన్సిపల్ రవికిరణ్ తెలిపారు.

# పదిలో 68 శాతం ఉత్తీర్ణత

**శిరిడి సాయి హై స్కూల్ లో 100 శాతం ఉత్తీర్ణత**

**52.22తో వెనుకబడిన బత్తలపల్లి బాలుర ఉన్నత పాఠశాల**

**బత్తలపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

విద్యాశాఖ విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని పాఠశాలలో 68.06 శాతం ఉత్తీర్ణతతో నిలిచాయి. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ విడుదల చేసిన ఫలితాలలో మండలంలో 68.06 శాతం ఉత్తీర్ణత కాగా, 100 శాతం ఉత్తీర్ణతతో శిరిడి సాయి హై స్కూల్ ప్రథమ స్థానంలో నిలవగా, 52.2 శాతం ఉత్తీర్ణతతో బత్తలపల్లి బాలుర ఉన్నత పాఠశాల వెనుకబడింది. మండలంలో మొత్తం 168 మంది బాలురు, 167 మంది బాలికలు పదవ తరగతి పరీక్షలలో పాల్గొన్నారు. వీరిలో 101 మంది బాలురు 127 మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బత్తలపల్లిలో 47 మంది బాల, బాలికల ఉన్నత పాఠశాలలో 45 మంది బాలికలు, జడ్.పి.హెచ్.ఎస్ రామాపురంలో ఆరు మంది బాలురు, 12 మంది బాలికలు, మాల్యవంతం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో బాలురు ఏడు మంది బాలికలు ఏడు మంది, నల్ల బోయినపల్లి బాలురు 9 మంది బాలికలు ఏడు మంది, కేజీబీవీలో బాలికలు 32 మంది, షిరిడి సాయి లో ముగ్గురు బాలురు, 8 మంది బాలికలు, జ్యోతి హై స్కూల్ లో 15 మంది బాలురు 5 మంది బాలికలు, విజ్ఞాన భారతీ విద్యాలయంలో ఎనిమిది బాలురు, 6 మంది బాలికలు, విజేత హై స్కూల్లో 6 మంది బాలురు ఐదు మంది బాలికలు ఉత్తీర్ణత సాధించారు. వీరిలో 40 పాఠశాల నుంచి మండల టాపర్గా అజయ్ కుమార్ 590 మార్కులు, జ్యోతి స్కూల్ విద్యార్థి హర్షవర్ధన్ సాయి మార్కులు 579 రెండవ స్థానం, బాలికల ఉన్నత పాఠశాలలో మదీహ 574 మార్కులతో మూడో స్థానంలో నిలిచింది. ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను పలు ఉపాధ్యాయులు తల్లిదండ్రులు ప్రజలు అభినందించారు.

# ఇందిరమ్మకాలనీ,కేతిరెడ్డికాలనీల్లో విస్తృత తనిఖీలు...!

**ధర్మవరం, ఏప్రిల్ 23(ప్రభాతవార్త)**



కేతిరెడ్డికాలనీలో సోదాలు నిర్వహిస్తున్న టూటౌన్ పోలీసులు

పట్టణంలోని ఇందిరమ్మ, కేతిరెడ్డికాలనీల్లో డీఎస్పీ హేమంత్ కుమార్ పర్యవేక్షణలో టూటౌన్ సీఐ రెడ్డప్ప ఆధ్వర్యంలో పోలీసులు విస్తృతంగా తనిఖీలు చేపట్టారు. బుధవారం అనుమానితుల వ్యక్తుల ఇళ్లతో పాటు రౌడీషీటర్లు, ట్రబుల్మాంగర్స్, ఇళ్లను క్షున్నంగా తనిఖీలు చేశారు. రోడ్‌సేఫ్టీ బాల్యవివాహాలు, సైబర్ క్రైం, శక్తియాప్ల పై అవగాహన కల్పించారు. గొడవలు, అల్లర్లు జోలికి వెల్లొద్దని, జీవితాలను నాశనం చేసుకోవద్దని సీఐ సూచించారు.

# పండ్ల తోటల పెంపకం పై ఉద్యానవన అధికారి అవగాహన



సమావేశంలో మాట్లాడుతున్న ఉద్యానవనాధికారి

**బ్రహ్మసముద్రం ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

కళ్యాణదుర్గ డివిజన్ రైతు సేవ కేంద్రంలో మూడు మండలాల రైతు సేవా కేంద్రం సిబ్బందితో ఉద్యానవన అధికారి కృష్ణ తేజ సమావేశం నిర్వహించారు ఉద్యనా రైతులకు ఉధ్యాన అధికారి కృష్ణ తేజ ప్రస్తుతం ఉద్యనా శాఖ వారు 202526 ఆర్థిక సంవత్సరం రైతులకు కొత్త తోటల పెంపకం కింద అరటి, బొప్పాయి, చీని, దానిమ్మ, నేరేడు, డ్రాగన్ ఫ్రూట్, విడిపూల సాగు కింద హైబ్రిడ్ బంతిపూలు,చామంతి, కనకాంబరం, ఫారం పాండ్స్, కమ్యూనిటీ ఫార్మ్ పాండ్స్, ప్యాక్ హౌస్,రైపెనింగ్ ఛాంబర్స్, సోలార్ కోల్డ్ రూమ్స్, ఉద్యాన యాంత్రీకరణ క్రింద తైవాన్ స్ప్రేయర్స్, మినీ ట్రాక్టర్స్, ట్రాక్టర్ మౌంటెడ్ స్ప్రేయర్లు, మ్యాంగో ఫ్రూట్ కవర్స్, (ఖీది/ఖీగి) కింద 4050 రాయితీ అందిస్తున్నామని తెలియజేశారు. ఆసక్తి గల రైతులు రైతు సేవ కేంద్రం అధికారులను కలిసి ఏప్రిల్ 27 తారీకు లోపు రైతుల పేర్లు నమోదు చేయించుకోవాలని తెలియజేశారు. ఈ రాయితీ పొందాలనుకునే రైతులు తప్పనిసరిగా వారు వేసిన ఉద్యాన పంటలను "ఈ పంట నమోదులో "కచ్చితంగా నమోదు చేయించుకుని ఉండాలి లేదా ఏ పథకానికి అర్హులు కాదని తెలియజేశారు. కావున ఈ అవకాశాన్ని కళ్యాణదుర్గం,బెళుగుప్ప, బ్రహ్మసముద్రం రైతులు సద్వినియోగం చేసుకోవాలని తెలియజేశారు.

# ఎస్సీ కార్పొరేషన్ లోన్ సద్వినియోగం చేసుకోండి

**బత్తలపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

మండలంలో ఎస్సీ కార్పొరేషన్ కింద మంజూరైన లోన్లను సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో నరసింహనాయుడు కోరారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండలంలోని వివిధ బ్యాంకుల్లో 17 లోన్లు మంజూరైనట్లు తెలిపారు. వాటికి రూపులైన వారు దరఖాస్తు చేసుకోవాలని ఆయన సూచించారు. మండలంలోని స్టేట్ బ్యాంకు కింద మూడు, యూనియన్ బ్యాంకు కింద 5, బ్యాంక్ ఆఫ్ బరోడా కింద మూడు, ఏపీజీబీ బత్తలపల్లి కింద రెండు, రామాపురం ఏపీజీబీ రెండు, అప్పారాచెరువు కెనరా బ్యాంక్ కింద రెండు యూనిట్లు మంజూరయ్యాయన్నరు.

# ప్రతిభ కనబరిచిన ఆదర్శ పాఠశాల విద్యార్థులు

**అమరాపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



ఆదర్శ పాఠశాల విద్యార్థులు దృశ్యం

అమరాపురం ఆదర్శ పాఠశాల విద్యార్థులు పదవ తరగతి పరీక్షల్లో మంచి ప్రతిభ కనబరిచినట్లు కళాశాల ప్రిన్సిపాల్ జి ఓబుళపతి తెలిపారు. 85 మంది పరీక్షల్లో పాల్గొనగా 78 మంది ఉత్తీర్ణత సాధించినట్లు పాఠశాల యందు డి.మాన్య 565 అత్యధిక మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. ద్వితీయ స్థానములో 560 మార్కులతో శ్రీ సాయి అంజన, ఏం విద్యా భాస్కర్, తృతీయ స్థానాన్నిపి.సంకీర్తన 554 మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. పాఠశాల యందు 500 కు పైగా 19 మంది విద్యార్థులు మార్కులు సాధించినట్లు ఆయన తెలిపారు. ఈ సందర్భంగా మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం అభినందించారు.

# 26 న మండల సర్వసభ్య సమావేశం



ఎంపీడీవో రామారావు

**అమరాపురం ఏప్రిల్ 23 ప్రభాతవార్త**

అమరాపురం మండల సర్వసభ్య సమావేశాన్ని ఈనెల 26వ తేదీన ఏర్పాటు చేసినట్లు ఎంపీడీవో రామారావు తెలిపారు. అమరాపురం ఎంపీపీ ఈరన్న అధ్యక్షతన జరిగే సమావేశానికి మండలంలోని జడ్పిటిసి, ఎంపీటీసీలు, కోఆప్షన్ సభ్యులు, గ్రామపంచాయతీ సర్పంచులు హాజరుకావాలని కోరారు. అదేవిధంగా మండల స్థాయి అధికారులందరూ విధిగా హాజరు కావడంతో పాటు ఆయా శాఖల ప్రగతిని వేదికలతో సమావేశమునకు తప్పక హాజరుకావాలని ఆయన కోరారు

# ఇంటర్లో ప్రతిభ కనబరచిన విద్యార్థినిలకు సన్మానం...!

**ధర్మవరం, ఏప్రిల్ 23(ప్రభాతవార్త)**



ఇంటర్లో అత్యధిక మార్కులు సాధించిన విద్యార్థినిలకు బహుమతులు అందిస్తున్న కళాశాల అభివృద్ధికమిటిచైర్మన్, ప్రిన్సిపాల్, తదితరులు

ఇంటర్మీడియేట్ ఫలితాల్లో అధికమార్కులు సాదించిన విద్యార్థినిలను ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో బుధవారం ఘనంగా సన్మానించారు. మొత్తం 64 మంది విద్యార్థినిలను సన్మానించగా ఇందులో 14 మందికి ఒక్కొక్కరికి రూ.750 చొప్పున రూ.10,500 నగదునుఅందజేయగా మిగిలిన విద్యార్థినిలకు బహుమతులను కళాశాల అభివృద్ధి కమిటి చైర్మన్ బండివేణుగోపాల్, పల్లెంవేణుగోపాల్, రిటైర్డ్ ప్రిన్సిపల్ లక్ష్మీకాంతరెడ్డి, ఇన్చార్జ్ ప్రిన్సిపల్ మహాలక్ష్మీ చేతులమీదుగా అందజేశారు. ఈబహుమతులను ధర్మవరంకు చెందిన చేనేత ప్రముఖులు, దాత బీవీఆర్ శ్రీనివాసులు ఏర్పాటుచేశారు. ఈకార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థినిలు పాల్గొన్నారు.

# 10 పరీక్షల్లో ప్రతిభ చాటిన ఏవీఆర్ పాఠశాల విద్యార్థులు

**-589 మార్కులతో పాఠశాల టాపర్‌గా ఆర్.దీపిక**

**ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



ఆర్.దీపిక , ఎ.భువనేశ్వరి , కె.ఆకాష్

ఉరవకొండ పట్టణంలోని ఏవీఆర్ ఇంగ్లీష్ మీడియం పాఠశాల విద్యార్థులు 10వ తరగతి పరీక్షా ఫలితాల్లో ప్రతిభ కనబర్చారు. పాఠశాలకు చెందిన ఆర్.దీపిక (589) మార్కులతో ప్రథమ స్థానంలో నిలువగా ఎ.భువనేశ్వరి (565) మార్కులతో ద్వితీయ స్థానంలో, కె.ఆకాష్ (559) మార్కులతో తృతీయ స్థానంలో నిలిచాడని పాఠశాల ప్రిన్సిపాల్ విక్రమ్‌బాబు బుధవారం తెలిపారు. పాఠశాలలో 21 మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 19 మంది ఉత్తీర్ణులుకాగా 99శాతం ఉత్తీర్ణత నమోదైందని హర్షం వ్యక్తం చేశారు. పాఠశాలలో జరిగిన విజయోత్సవ వేడుకల్లో విద్యార్థులు వారి తల్లిదండులు పాల్గొన్నారు.

# పది ఫలితాల్లో ప్రైవేటు పాఠశాలల ప్రభంజనం...!

**ధర్మవరం, ఏప్రిల్ 23(ప్రభాతవార్త)**



పది ఫలితాల్లో ప్రతిభ చూపిన విద్యార్థులు

పదవతరగతి పరీక్షాఫలితాల్లో ప్రైవేటు పాఠశాలలు ప్రభంజనం సృష్టించాయి. దీంతో ఆయా పాఠశాలలో కరస్పాండెంట్లు, ప్రిన్సిపల్, ఉపాధ్యాయులు అభి నందనలు తెలియజేశారు. కాకతీయ పాఠశాలలో 68మందికి 68మంది ప్రథమస్థానంలో నిలిచారని పాఠశాలఫౌండర్ రామిరెడ్డి,కరస్పాండెంట్ నిర్మలాజయ చంద్రారెడ్డిలు తెలిపారు. దీంతో 100కు100శాతం ఉత్తీర్ణత సాదించిందన్నారు. ఇప్పటికి వరుసగా మూడు సార్లు 100శాతం ఉత్తీర్ణతశాతం వచ్చిందని వారుతెలిపారు. ఇందులో విష్ణు(595/600) ప్రథమస్థానం, లిఖిత(590/60)ద్వితీయస్థానం, హాసిని584/600) మార్కులు సాదించి తృతీయస్థానంలో నిలిచారని వారు తెలిపారు. వందశాతం ఉత్తీర్ణతశాతం సాదించడం సత్యసాయిజిల్లాలో కాకతీయపాఠశాల అన్నారు. 500పైగా మార్కులు 44మందివిద్యార్థులు సాదించారన్నా రు.వీరిని ఫౌండర్, కరస్పాండెంట్ తోపాటు డైరెక్టర్లు సూర్యప్రకాశ్‌రెడ్డి, పద్మ, ఉపాధ్యాయులు అభినందించారు.

**రూపారాజా పీసీఎంఆర్ పాఠశాలలో :** పదవ తరగతిఫలితాల్లో రూపారాజ్ పీసీఎంఆర్ విద్యార్థులు సత్తాచాటినట్టు పాఠశాల చైర్మన్ హర్షవర్ధన్ తెలిపారు.540పైగా 51 మంది విద్యార్థులు, 500పైన మార్కులు 92 మంది విద్యార్థులు మార్కులుసాదిం చారన్నారు.ఇందులో రిత్విక్యల్ 595 మార్కులు సాదించి పాఠశాల టాపర్ నిలిచారన్నారు. గంగాభవాని(589(, చరణ్యరెడి (585),లిఖిత్(585),రఫీఫా(584), వైష్ణవి (583), హరిణి (582), భరత్ కుమార్ (582), మేఘన (582), మహతి(580) మార్కులు సాదించి విజయ్నఢకా మోగించారన్నారు. దీంతో పాఠశాల చైర్మన్ హర్షవర్దన్తో పాటు డైరెక్టర్లు రూపరాజాకృష్ణ, జగదీశ్, కరస్పాండెంట్ నాగమోహన్రెడ్డి, ప్రిన్సిపల్ నరేశ్‌కుమార్రెడ్డి, ఉపాధ్యాయులు అభినందించారు.1విష్ణు (995/600), కాకతీయ పాఠశాల2లిఖిత(590/600) కాకతీయపాఠశా3హాసిని(584/600) కాకతీయ పాఠశా4షానా(588/600) కాకతీయపాఠశా5 కుసుమ(579/600) కాకతీయపాఠశా6 సంద్రరుత్విక్ రాయల్ (595/600) రూపారాజీ పీసీఎంఆర్పాఠశా7గంగా భవానిరాజ్, 589/600), రూపారాజా పీసీఎంఆర్8చరణ్యరెడ్డి (585/600), రూపారాజాపీసీఎంఆర్9లిఖిత్(585/600) రూపారాజా పీసీఎంఆర్10 రషీఫా(584/600), రూపారాజాపీసీఎంఆర్11 వైష్ణవి (583/600), రూపారాజాపీసీఎంఆర్12 హరిణి(582/600), రూపారాజా పీసీఎంఆర్13 భరత్కుమార్ (582/600), రూపారాజాపీసీఎంఆర్14మేఘన (582/600), రూపారాజా పీసీఎంఆర్15మహతి (580/600), రూపారాజా పీసీఎంఆర్16జితేంద్ర(592), యశోదపాఠశా17 తనుశ్రీచౌదరి (591), యశోదపాఠశా18వైష్ణవి (590), యశోద పాఠశాల 19సూర్యతేజ (589) యశోదపాఠశా20జాన్హవి(588), యశోదపాఠశా21యోగదీపిక (588) యశోదపాఠశా22 హృదయ్ కీర్తన (587), యశోదపాఠశా23 హర్షిత(587) యశోదపాఠశా24షపియా ఫాతీమా (586), యశోదపాఠశాల.

# ప్రభుత్వ పాఠశాలల్లో తగ్గిన ఉత్తీర్ణత, పెరిగిన మార్కులు..!

**-గత ఏడాది 69.3 శాతం..ఇప్పుడు కేవలం 52.5 శాతం ఉత్తీర్ణత -584 మార్కులతో టాపర్లుగా కె.రిజ్వాన, వై.యుగంధర్, కె.ఎండి.అఫ్రిద్ -పెన్నహోబిళం బాలుర గరుకులంలో అత్యధికంగా 97.4శాతం ఉత్తీర్ణత -కేవలం 18.8శాతం ఉత్తీర్ణతో చివరి స్థానంలో వై.రాంపురం జెడ్పీహెచ్ఎస్**

**ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



కె.రిజ్వాన , వై.యుగంధర్,కె.మహమ్మద్ అఫ్రిద్

ఉరవకొండ మండలంలోని ప్రభుత్వ పాఠశాలల్లో 10 తరగతిలో ఉత్తీర్ణత శాతం తగ్గగా విద్యార్థులు సాధించిన మార్కులు పెరిగాయి. మండలంలోని 16 ఉన్నత పాఠశాలతోపాటు వజ్రకరూరు మండలం కొనకొండ్లలో నిర్వహిస్తున్న ఏపీఎస్‌డబ్ల్యూఆర్ఇఐఎస్ (బీసీ) పెన్నహోబిళం గురుకులం కలిపి 942 మంది విద్యార్థులకుగాను 495 మంది ఉత్తీర్ణులుకాగా 52.5శాతం ఉత్తీర్ణత నమోదైంది. గత ఏడాది మండలంలో 69.3శాతం ఉత్తీర్ణత నమోదుకాగా గత ఏడాదితో పోల్చితే 16.8శాతం ఉత్తీర్ణత తగ్గింది. మండలంలోని పెన్నహోబిళం గురుకుల పాఠశాల 94.7శాతం ఉత్తీర్ణతతో మొదటి స్థానంలో నిలువగా కేవలం 18.8శాతం ఉత్తీర్ణతతో వై.రాంపురం జెడ్పీహెచ్ఎస్ చివరి స్థానంలో నిలిచింది. ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన కె.రిజ్వాన, చిన్నముష్టూరులోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలకు చెందిన ఎస్.యుగంధర్, కె.మహమ్మద్ అఫ్రిద్ 584 మార్కులతో మండల టాపర్లుగా నిలిచారు. వివరాల్లోకి వెళితే...

కొనకొండ్లలోని పెన్నహోబిళం బాలుర గురుకులంలో 94.7శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 76 మందికిగాను 72 మంది ఉత్తీర్ణులయ్యారు. జి.గుణశేఖర్ (571), టి.కార్తీక్ (570), బి.చరణ్‌తేజ (561) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. శివరామిరెడ్డి కాలనీలోని బి.ఆర్.అంబేద్కర్ సాంఘిక సంక్షేమ బాలికల గురుకులంలో 92.3శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 78 మందికిగాను 72 మంది ఉత్తీర్ణులయ్యారు. ఆర్.సాహిత (561), ఆర్.మహితి (554), వి.జాస్మిన్ (545) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. పట్టణంలోని గిరిజన సంక్షేమ బాలికల గురుకులంలో 63.6శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 22 మందికిగాను 14 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎం.నీరజ (498), ఆర్.పల్లవి (469), వి.చంద్రకళ (467) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. కేజీబీవీలో 60.5శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 38 మందికిగాను 23 మంది ఉత్తీర్ణులయ్యారు. దేవిక (563), పి.సౌమ్య (519), పి.ఇందు (506) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. పట్టణంలోని జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో 60.4శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 48 మందికిగాను 29 మంది ఉత్తీర్ణులయ్యారు. వై.సుమేర (535), టి.నవ్య (533), జి.అంకిత (505) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వెలిగొండ జెడ్పీహెచ్ఎస్‌లో 59.1శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 22 మందికిగాను 13 మంది ఉత్తీర్ణులయ్యారు. పి.ఎర్రిస్వామి (432), పి.అక్షయ (428), టి.చెన్నకేశవులు (413) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. నెరమెట్ల జెడ్పీహెచ్ఎస్‌లో 57.1శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 28 మందికిగాను 16 మంది ఉత్తీర్ణులయ్యారు. బి.అంజలి (503), కె.సుచిత్ర (486), ఆర్.సాయికిరణ్ (463) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. మోపిడి జెడ్పీహెచ్ఎస్‌లో 55.2శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 29 మందికిగాను 16 మంది ఉత్తీర్ణులయ్యారు. బి.గణేష్ (398), జి.శివరామ్ (397), బి.రామ్‌చరణ్ (383) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. పెద్దకౌకుంట్ల జెడ్పీహెచ్ఎస్‌లో 51.4శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 35 మందికిగాను 18 మంది ఉత్తీర్ణులయ్యారు. ఎస్.చిట్టెమ్మ (445), బి.స్వాతి (420), ఎన్.వనజాక్షి (374) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. బూదగవి జెడ్పీహెచ్ఎస్‌లో 47.1శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 17 మందికిగాను 8 మంది ఉత్తీర్ణులయ్యారు. డి.భవాని (509), బి.నవ్యత (480), బి.నాగవేణి (464) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఉరవకొండలోని ఎస్.కె.ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 42.4శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 144 మందికిగాను 61 మంది ఉత్తీర్ణులయ్యారు. కె.రిజ్వాన (584), కార్తికేయ (571), ఉదయ్ శేఖర్ (570) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఉరవకొండ జెడ్పీ సెంట్రల్ ఉన్నత పాఠశాలలో 40.6శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 138 మందికిగాను 56 మంది ఉత్తీర్ణులయ్యారు. జి.పూజ (573), వి.జయశ్రీ (552), జి.సాయి చరిత (547) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. నింబగల్లు జెడ్పీహెచ్ఎస్‌లో 37.0శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 27 మందికిగాను 10 మంది ఉత్తీర్ణులయ్యారు. టి.కీర్తి (395), సి.మంజునాథ్ (391), ఎల్.రక్షిత (314) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. రాకెట్ల జెడ్పీహెచ్‌స్‌లో 34.2శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 38 మందికిగాను 13 మంది ఉత్తీర్ణులయ్యారు. డి.పావని (426), కె.విశ్వ (407), పి.కీర్తన (405) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. ఆమిద్యాల జెడ్పీహెచ్‌స్‌లో 23.2శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 82 మందికిగాను 19 మంది ఉత్తీర్ణులయ్యారు. జి.జ్యోతిర్మయి (547), సి.అమృత (544), బి.హన్సిక (502) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు. వై.రాంపురం జెడ్పీహెచ్ఎస్‌లో 18.8శాతం ఉత్తీర్ణత నమోదుకాగా 32 మందికిగాను ఆరుగురు ఉత్తీర్ణులయ్యారు. ఎస్.అశ్విని (444), టి.తులసిక్రిష్ణ (372), బి.అర్చన (350) మార్కులతో మొదటి మూడు స్థానాల్లో నిలిచారు.

# మండల టాపర్‌గా నల్లబోయినపల్లి పాఠశాల విద్యార్థి

**బత్తలపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



అజయ్ కుమార్

విద్యాశాఖ విడుదల చేసిన పదవ తరగతి ఫలితాల్లో మండలంలోని నల్లబోయినపల్లి ప్రభుత్వ పాఠశాలకు చెందిన విద్యార్థి మండల టాపర్ గా నిలిచారు. బుధవారం రాష్ట్ర విద్యాశాఖ పదవ తరగతి పరీక్ష ఫలితాలను విడుదల చేసింది. అందులో మండలంలోని నల్ల బోయినపల్లి పాఠశాల విద్యార్థి కప్పల అజయ్ కుమార్ 590 మార్కులుసాధించి పాఠశాలకేగాక మండలంలోని టాపర్గా నిలిచారు. కాటంకుంట గ్రామానికి చెందిన తెదేపా నాయకుడు కప్పల రామ్మోహన్ కుమారుడు అజయ్ కుమార్ మండల టాపర్ గా నిలవడంతో పాఠశాల ఉపాధ్యాయులతో పాటు గ్రామస్తులు అభినందించారు.

# దివ్యాంగులకు ఉపకరణాలు అందజేత

**కనగానపల్లి ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



ఉపకరణాలు అందిస్తున్న ఎంఈఓలు అరుణమ్మ, శ్రీదేవి.

మండల కేంద్రంలో బుధవారం భవిత కేంద్రం నందు ఆంధ్రప్రదేశ్ సమగ్ర శిక్ష అధ్వర్యంలో దివ్యాంగ విద్యార్థులకు ఉచిత ఉపకరణాలైన రెండు వీల్ చైర్లు రెండు రోలేటర్స్ రెండు ఎం ఆర్ కిట్ ఒకటి హియరింగ్ ఎయిడ్ లను మండల విద్యాశాఖ అధికారులు అరుణమ్మ, శ్రీదేవిల చేతుల మీదుగా వారికి అందజేశారు. ఈ కార్యక్రమంలో తీది2 స్కూల్ హెచ్ఎం ఉషా రాణి, ఎంఆర్సి సిబ్బంది, మరియు ।నిళిశిలు జగదీష్, లలితమ్మ లు దివ్యాంగ విద్యార్థులు తో పాటు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# నేటి నుండి పాఠశాలలకు వేసవి సెలవులు

**-జూన్ 12న పాఠశాలల పునఃప్రారంభం**

**-స్వగ్రామాలకు పయణమైన వసతి గృహాల విద్యార్థులు**

**ఉరవకొండ, ఏప్రిల్ 23 ప్రభాతవార్త :** పాఠశాలలకు నేటి నుండి వేసవి సెలవులు ప్రారంభం కానున్నాయి. 2024-25 విద్యా సంవత్సరానికి మంగళవారం పాఠశాలలు చివరిరోజు పనిచేశాయి. వేసవి సెలవులు జూన్ 11వ తేది వరకు కొనసాగనుండగా 12న పాఠశాలలు పునఃప్రారంభం కానున్నాయి. చివరి పనిదినమైన బుధవారం పాఠశాలల్లో ఉపాధ్యాయులు, విద్యార్థులు సంతోషంగా గడిపారు. వసతి గృహాల విద్యార్థులు ట్రంకు పెట్టెలతో తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులతో కలిసి గ్రామాలకు పయణమవ్వగా బస్టాండ్ ప్రాంతం కిటకిటలాడింది. గురువారం నుండి సెలవులు ప్రారంభం కానుండటంతో విద్యార్థులు జాలీగా గడపడానికిగాను బంధువుల ఇళ్లకు, విహార యాత్రలకు వెళ్లడానికి సిద్ధమయ్యారు. కాగా ఒకవైపు వేసవి సెలవులు ప్రారంభంకాగా కొన్ని ఆంగ్ల మాద్యమ పాఠశాలల్లో విద్యార్థులకు నిబంధనలకు విరుద్ధంగా సమ్మర్ కోచింగ్ క్యాంపులు, ప్రత్యేక ట్యూషన్ల నిర్వహణకు ఏర్పాట్లు జరుగుతుండటం విశేషం.

# మనిషి జీవితంలో దైవకార్యం ఉండాలి కేతిరెడ్డి

**బత్తలపల్లి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డికి స్వాగతం పలుకుతున్న గ్రామస్తులు

మనిషి నిత్యదైనందన జీవితంలో దైవకార్యం ఒక భాగమై ఉండాలని ధర్మవరం మాజీ ఎమ్మెల్యే, వైఎస్సార్సీపీ నియోజకవర్గ సమన్వయకర్త కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని ఈదుల ముద్దూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన సీతారామ లక్ష్మణ, హనుమ, వినాయక, గరుడ సమేత. విగ్రహాప్రతిష్ఠ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా విగ్రహా ప్రతిష్ఠ కార్యక్రమానికి కేతిరెడ్డి వెంకటరామిరెడ్డి హాజరయ్యారు గ్రామ పెద్దలు ముష్టూరు నరసింహరెడ్డి, ప్రభాకరరెడ్డిలతో పాటు గ్రామంలోని వైఎస్సార్సీపీ నాయకులు పండితులతో ఎదురెల్లి స్వాగతం పలికారు. దేవాలయంలోకి చేరుకుని వేదపండితుల మంత్రోచ్చారణల మధ్య పూజా కార్యక్రమాలను నిర్వహించారు. సీతారామ నామస్మరణతో ఆలయ ప్రాంగణం మార్మోగింది. కేతిరెడ్డికి పండితులు, గ్రామ పెద్దలు ఘనంగా సన్మానించారు. అన్నదాన కార్యక్రమంలో పాల్గొని ప్రజలతో కలిసి భోజనాలు చేశారు. మాజీ ఎమ్మెల్యే కేతిరెడ్డి వెంట రైతు విభాగం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కమతం ఈశ్వరయ్య, జిల్లా ఆదికార ప్రతినిధి గుర్రం శ్రీనివాసరెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోటి సురేష్, మాజీ మండల కన్వీనర్ బగ్గిరి: ఖిబయపరెడ్డి: వాల్మీకి సంఘం జిల్లా అధ్యక్షులు బోయ సాంబ: వైఎస్సార్సీపీ నాయకులు డి చెర్లోపల్లి క్రిష్ణా. కోడెకండ్ల వీరనారప్ప, పోట్లమర్రి వెంకటరెడ్డి, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# ఆ ముగ్గురు మండల టాపర్లు

**అగళి, ఏప్రిల్ 23 ప్రభాతవార్త**



చందన 586 నేహారెడ్డి 581

10వ పబ్లిక్ పరీక్షలో మధూడి ఉన్నత పాఠశాల విద్యార్థులు ఆ ముగ్గురు మండల టాపర్లుగా నిలిచినట్లు ప్రధానోపాధ్యాయులు దాసేగౌడ తెలిపారు. అక్కడ 60 మంది పరీక్ష రాయగా 40 మంది ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో 75శాతం ఉత్తీర్ణత వచ్చింది. అయితే మండల టాపర్లుగా ముగ్గురు నిలిచారు. చందన 600 మార్కులకుగాను 586 మార్కులు సాధించి మండల టాపర్లుగా నిలిచింది. అదే విధంగా అదే పాఠశాలకు చెందిన నేహారెడ్డి 600లకుగాను 581 మార్కులు సాధించి మండలంలో ద్వితీయ స్థానం సంపాదించింది, అదే విధంగా విశ్వనాథ్ 600లకుగాను 569 మార్కులు సాధించి మండలంలో టాప్-3గా నిలిచారు. మండల ఎంఈఓ చంద్రశేఖర్‌నాయుడు, ఉపాధ్యాయులు, ప్రధానోపాధ్యాయులు పిల్లలను అభినందించారు. మండలంలోనే అత్యధిక మారుఎ్కలు సంపాదించి టాపర్లుగా నిలిచినందుకు సంతోషిస్తున్నట్లు వారు తెలిపారు.

